

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 25, జూలై 2025 16 పేజీలు


## విజిబుల్ పోలింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి..

### బీర్ పూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పి..



బీర్ పూర్ ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని పోలీస్ స్టేషన్ను ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గురువారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, కేసులు, రికార్డులు పరిశీలించి, దర్యాప్తులో ఆలస్యం చేయకూడదని అధికారులకు సూచించా రు. ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించాలన్నారు.

2వ పేజీలో...



## మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

2వ పేజీలో...

**మహిళలకు సాధికారత జీవనోపాధి కల్పించడానికి కృషి**

**ప్రతి అంశాలలో బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమం.. జగిత్యాల నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: మహిళలకు సాధికారత కల్పించడానికి అన్ని జీవనోపాధి అంశాలలో వారిని బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమంను ప్రభుత్వం అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.గురువారం రోజున జిల్లాలో మున్సిపల్ పార్క్ ఎదురుగా ఆనంద్ భవన్ టౌన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రం లోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి, అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌కు చర్యలు..



2వ పేజీలో...

**పిఎం ఆవాస్ యోజన అర్బన్ యాప్‌లో సర్వే 2 రోజుల్లో పూర్తి చేయాలి..**

**లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం త్వరగా అందేలా చర్యలు..**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..**

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హౌసింగ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాకు 9 వేల 421 ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడత క్రింద కేటాయించగా ఇప్పటి వరకు 6 వేల 21 ఇండ్లను...

## ఈ విద్యా సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

**అన్ని పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నాం .. విద్యార్థులకు బ్యాగుల బరువు తగ్గించాలి .. విద్యాశాఖ సమీక్షలో కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నామని, జిల్లా యంత్రాంగం తరఫున ఎటువంటి సహకారమైన అందిస్తామని, ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను ఆశిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు.



## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కు చర్యలు..

పిఎం ఆవాస్ యోజన అర్బన్ యాప్‌లో సర్వే 2 రోజుల్లో పూర్తి చేయాలి..

లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం త్వరగా అందేలా చర్యలు..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పై సమీక్షించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హౌసింగ్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వం పెద్దపల్లి జిల్లాకు 9 వేల 421 ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడత క్రింద కేటాయించగా ఇప్పటి వరకు 6 వేల 21 ఇండ్లను లబ్ధిదారులకు మంజూరు చేసామని, నేటి వరకు 884 ఇండ్లు బేస్మెంట్ స్థాయికి, 241 ఇండ్లు రూఫ్ స్థాయి, 90 ఇండ్లకు స్లాబ్ వేయడం జరిగిందని అన్నారు. హౌసింగ్ శాఖకు సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీర్ తన మండలం పరిధిలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్, బేస్మెంట్ వర్క్ నిర్మాణం జరిగేలా చూడాలని, లబ్ధిదారులతో వెంటనే సమావేశం నిర్వహించి పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని అన్నారు. నిబంధనల ప్రకారం



400 చదరపు గజాల నుంచి 600 చదరపు గజాల లోపు లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు సకాలంలో ప్రభుత్వ సహాయం అందేలా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. మండలంలోని గ్రామాలను రెగ్యులర్ గా పర్యటించి లబ్ధిదారులను ఇంటి నిర్మాణానికి ప్రోత్సహించాలని అన్నారు. పీఎం ఆవాస్ యోజన గ్రామీణ యాప్ లో సెక్రటరీ ల ద్వారా 2 రోజులలో పూర్తి చేయాలనీ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం యాప్ క్రింద 100 శాతం సర్వే 2 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్, డీఈ పరమాచారి, దస్తగిరి, సంబంధిత అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న పలువురు బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కార్యాలయంలో బి ఆర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. టి ఆర్ జన్మదినం.. సందర్భంగా కేక్ కటింగ్ మరియు మొక్కలను నాటడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటీ మంత్రివర్యులు, బి ఆర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు గడిచిన 10 సంవత్సర కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ గారి నాయకత్వంలో ఐటీ రంగాన్ని, పట్టణాల అభివృద్ధిలో అభివృద్ధి చేయడంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే గొప్పగా తీర్చి దిద్దారని,ఎన్నో ఐటీ కంపెనీలు హైద్రాబాద్ కు తీసుకొచ్చారని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని, యంగ్ ఫ్ల డైనమిక్ లీడర్ గా ప్రజల కష్ట సుఖాల్లో అండగా ఉంటూ ప్రతిపక్షంలో ఉన్న ప్రజల సమస్యలపై నిరంతరం ప్రభుత్వం పై పోరాడుతున్న కేటీఆర్ గారు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరుకుంటూ జగిత్యాల బి ఆర్ యస్ నియోజకవర్గ పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాము..ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు వొల్లెం మల్లేశం, మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్, అవారి శివ కేసరి బాబు, సమిండ్ల వాణి శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు ఆయిల్నేని ఆనంద్ రావు,నక్క గంగాధర్, పీఏసీఎస్ చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి,చింతల గంగాధర్, ప్రవీణ్, దయాల మల్ల రెడ్డి, ఆసిఫ్, ఐతేమద్ ఉల్ హాక్,వేణు, గాజుల శ్రీనివాస్,తిరుపతి, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

## విజిబుల్ పోలీంగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి..

బీర్ పూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

బీర్ పూర్ ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని పోలీస్ స్టేషన్ను ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గురువారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, కేసులు, రికార్డులు పరిశీలించి, దర్యాప్తులో ఆలస్యం చేయకూడదని అధికారులకు సూచించారు. ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందించాలన్నారు.విజిబుల్ పోలీసింగ్ కోసం గ్రామాల్లో బలమైన పోలీసింగ్ చేపట్టాలని, సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని ఆయన పేర్కొన్నారు. బ్లూ కోల్ట్, పెట్రో కార్లు 100 డయల్ కాల్స్‌కు తక్షణమే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకోవాలని ఆదేశించారు. రౌడీ షీటర్లను ప్రతిరోజూ పర్యవేక్షి ంచాలని సూచించారు. రాబోయే వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వరదలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని అన్నారు. శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు సమర్థంగా విధులు నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల ఎస్సై రాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ విద్యా సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించాలి

అన్ని పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తున్నాం .. విద్యార్థులకు బ్యాగుల బరువు తగ్గించాలి .. విద్యాశాఖ సమీక్షలో కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నామని, జిల్లా యంత్రాంగం తరఫున ఎటువంటి సహకారమైన అందిస్తామని, ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను ఆశిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు వయసుకు మించిన బ్యాగుల భారం మోస్తున్నారని, గంగాధర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న విధానం ద్వారా బ్యాగుల బరువు తగ్గించాలని సూచించారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న అన్ని గదులను ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న గదుల్లో డైనింగ్ హాల్, గ్రంథాలయం, కంప్యూటర్ గది, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ గది, సైన్స్ ప్రయోగశాల వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, భవిత కేంద్రాలకు అదనంగా ఉన్న తరగతి గదులు కేటాయించాలని సూచించారు.ఇదిల్లాలో విద్యా శాఖలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల ద్వారా ప్రతి విద్యార్థి విభిన్న రంగాల్లో రాణించేలా చూడాలని తెలిపారు. స్నేహిత, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను నియమించాలని, ఇంగ్లీష్ క్లబ్ ప్రతి స్కూల్లోనూ అమలు చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలను సందర్శించి ల్యాబ్ తీరు పరిశీలించాలని జిల్లా సైన్స్ అధికారిని ఆదేశించారు. పాఠశాలలో విటమిన్ గార్డెన్ లపై దృష్టి పెట్టాలని అన్నారు. తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేస్తూ పిల్లల ప్రగతిని వారికి తెలియజేయాలని, బుధవారం బోధన కార్యక్రమం ద్వారా విద్యార్థులను చదివించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఓపెన్ స్కూల్లో అడ్మిషన్లు పెంచాలని సూచించారు. ముఖ గుర్తింపు హాజరు శాతం పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

### అల్గునూర్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:అలుగునూర్ లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలో కంప్యూటర్లను,పలు డిజిటల్ వస్తువులను నిరుపయోగంగా ఉంచడం పట్ల పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సౌకర్యాలను, వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని, జిల్లా యంత్రాంగం తరఫున కూడా వీలైనంత సహకారం అందిస్తున్నామన్నారు. అయినప్పటికీ నిర్వహణ సరిగా లేకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు.పాఠశాలలోని అన్ని గదులను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. గ్రంథాలయానికి, కంప్యూటర్,డైనింగ్ హాల్,ల్యాబ్ వంటి వాటికి వేరువేరుగా గదులను ఉపయోగించుకోవాలని సూచించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్ లను ఖాళీగా ఉన్న గదుల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

మహిళలకు సాధికారత జీవనోపాధి కల్పించడానికి కృషి

ప్రతి అంశాలలో బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమం

జగిత్యాల నియోజకవర్గ స్థాయిలో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మహిళలకు సాధికారత కల్పించడానికి అన్ని జీవనోపాధి అంశాలలో వారిని బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమంను ప్రభుత్వం అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.గురువారం రోజున జిల్లాలో మున్సిపల్ పార్క్ ఎదురుగా ఆనంద్ భవన్ టౌన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి, అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ మాఫీ కింద 2 వేల 670 స్వశక్తి సంఘాలకు 3 కోట్ల 11 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. వడ్డీ లేని రుణాల కింద 123 సంఘాలకు 17 కోట్ల రూపాయలను, స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 25 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 17 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. మహిళల ఆదాయం పెంచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టీసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టీసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 70 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి పనులను కేటాయించడం జరిగింది. 138 ప్రభుత్వ స్కూళ్ళలో 2 కోట్ల 53 లక్షల నిధులతో మరమ్మతులు చేయించడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గం కు 3 కొత్త బస్సులు బీర్ పూర్, సారంగాపూర్, రాయికల్ కు మంజూరు అయినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళ సభ్యురాలికి ప్రమాద బీమా, లోన్ బీమా కల్పించామని, ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కుటుంబ సభ్యులకు 10 లక్షల పరిహారం అందుతుందని, సహజ మరణం పొందితే ఆ సభ్యురాలు పేరిట ఉన్న రుణం గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ అవుతుందని అన్నారు. ఏకరూప దుస్తులు కుట్టడం ద్వారా జిల్లాలో 134 మహిళలకు నూతన కుటీర వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేశామని దీని ద్వారా వీరు 7 లక్షల 94 వేల రూపాయల ఆదాయం పొందినట్లు తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు పెట్టామని అన్నారు. జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద వెయ్యి మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామని, అదే విధంగా జగిత్యాల మండలం చల్ గల్ గ్రామంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు 49వ జన్మదిన వేడుకలు హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ ఆధ్వర్యంలో ఐటీ రంగంలో అనేక మార్పులు తీసుకొని వచ్చారని అన్నారు. ఆయన కృషితో అనేక ఐటి కంపెనీలు తెలంగాణ ప్రాంతంలో తమ బ్రాంచీలు స్థాపించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, సురేందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, మాజీ కౌన్సిలర్లు అపరాజ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, రమాదేవి, గనిశెట్టి ఉమామహేశ్వర్, నాయకులు గందె శ్రీనివాస్, చందా గాంధీ, ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి, నరేష్, కృష్ణ, ఇమ్రాన్, రోషేందర్, కొయ్యడ శ్రీదేవి, దిల్ శీను, మధుకర్, లక్ష్మణమూర్తి, డిష్ రమేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

**-- జమ్మికుంటలో....**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలను గురువారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, ఆకినపెల్లి శిరీష, కొమ్ము నరేష్, పర్లపెల్లి రమేష్, బొద్దుల రవీందర్, మంద రాజేష్, పొనగంటి సందీప్, జాన్, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**-- ఇల్లందకుంటలో...**

బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ జన్మదిన వేడుకను కేక్ కట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకుడు జవాజి అనిల్, చింతల కౌశిక్, వెనిశెట్టి నాగరాజు, మహంకాళి రాజు, వొద్దుల ప్రశాంత్, సమ్మెట రామకృష్ణ, నల్లగొండ రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**-- వీణవంకలో...**

వీణవంక మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 48 వ జన్మదిన వేడుకలు మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వాల బాలకిషన్ రావు, మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి రాయ్‌శెట్టి లత శ్రీనివాస్, విండో డైరెక్టర్ కామిడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు పోతుల నర్సయ్య, అడిగొప్పుల సత్యన్న, వరలక్ష్మి స్వామి, నల్ల మమత తిరుపతి రెడ్డి, మ్యాక సమ్మయ్య, నారాయణ, బిఆర్ఎస్ నేతలు రమేష్, గొట్టే పుల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**-- కమలాపూర్ లో...**

కమలాపూర్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, ఇంద్రసేనారెడ్డి, నవీన్ కుమార్, లక్ష్మణ్ రావు, దుర్వేష్, రాజ్ కుమార్, నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బిజెపి వైపు ప్రజల చూపు

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**

**చొప్పదండి ప్రభాతవార్త,** కాంగ్రెస్ టిఆర్ఎస్ అసమర్థ విధానాలతో విసిగిపోయిన ప్రజలు స్థానిక సంస్థల్లో నీతివంతమైన పాలన కోసం బిజెపి వైపు చూస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, భీమా వ్యక్తం చేశారు. చొప్పదండి పట్టణంలోని ఒక సమావేశ మందిరం లో బిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాపు (కార్యశాల ) లో ఆయన మాట్లాడుతూ 2019 లో చొప్పదండిలో కాంగ్రెస్కు ఒక ఎంపిటిసి స్థానం టిఆర్ఎస్ కు రెండు ఎంపీటీసీ స్థానాలు బిజెపికి నాలుగు ఎంపీటీసీ స్థానాలు వచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. స్థానిక పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ విశేషమైనటు వంటి సేవా కార్యక్రమాల ద్వారా పార్టీని ప్రజలకు మరింత చేరువ చేశారని రిజర్వేషన్లు ఏది వచ్చినప్పటికీ కమలం పువ్వు గుర్తును గెలిపించడానికి కార్యకర్తలు ప్రణాళిక తయారు చేసుకోవాలని ఆయన ఉద్బోధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీలో పూర్తిగా విఫలమైందని మహాలక్ష్మి ౖ పథకం కింద 2500 ఇస్తానని , వ్యవసాయ కూలీలకు 12000 వంటి అనేక హామీలు 100 రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని భవిష్యత్తులో కూడా ఏ ఒక్క హామీ అమలు చేసే పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ లేదని ప్రజలు కాంగ్రెస్ పై విశ్వాసం కోల్పోయారని ఆయన గుర్తు చేశారు. గ్రామ పంచాయతీలకు కేవలంకేంద్ర ప్రభుత్వం తప్ప గత టిఆర్ఎస్ ప్రభుత్వం గానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ నిధులు ఇచ్చేటువంటి పరిస్థితులు లేదని, కరీంనగర్ పార్లమెంటు నుంచి కేంద్రమంత్రి ఉన్నందున గతంలో కన్నా మిన్నగా నిధులు వస్తాయని పార్టీ నిధులతో గ్రామా లలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వ హిస్తామని తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పదండి మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గుమలాపూర్ మాజీ ఎంపీటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ ౖనారాయణ , తాజా మాజీ ఎంపీటీసీలు తోట కోటేష్, తాజా మాజీ సర్పంచులు గుంట రవి , తిరుపతిరెడ్డి, గుడిపాట సురేష్, స్థానిక సంస్థల జడ్పిటిసి కన్వీనర్ సింగిరెడ్డి భూమిరెడ్డి, సీనియర్ నాయకులు మొగిలి సారయ్య, కిట్టు గౌడ్, ఊకంటీ నరసింహారెడ్డి , మొహమ్మద్ రఫీ, మల్లారెడ్డి, సంపత్, తాటికొండ కుమార్, పెద్ది వీరేశం, ముద్దం చందు, ఎడ్ల సురేష్, వెంకటేష్, దయ్యాల శేఖర్, కుక్కల అంజయ్య, ధామెర మధు సూదన్ రెడ్డి, జక్కుల అంజయ్య, మహేష్, శంకర్, రాజేందర్, విటల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలు

**గోదావరిఖని, ప్రభాతవార్త.** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ జన్మదిన వేడుకలు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఘనంగా జరిగాయి. బిఆర్ఎస్ రామగుండం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎ పవర్ హౌస్ వద్ద గల అంగన్‌వాడీ బడిలో పిల్లల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, నాయకులు శిరంశెట్టి శ్రీనివాస్, శివరాత్రి గంగాధర్, మాడిశెట్టి రవి, సారయ్య నాయక్, దారంగుల కుమార్, ఆసాది వేణుగోపాల్, మడ్డి అన్వేష్, కత్తెరమల్ల నర్సింగ్, మాచర్ల నరేష్, పార్నంది జస్వంత్, కాగితాల సాయికృష్ణ, కందుల మల్లేష్, పుల్లకొల్ల ప్రశాంత్, చాంద్ పాషా తదితరులున్నారు. కోలేటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో కెటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లె రమేష్, సుమన్, సూరజ్, హరీష్, శ్రీను, నరేష్, చందు తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

## నిరుపేద విద్యార్థికి అండగా నిలిచిన డీఎస్పీ ఎదుల కిషోర్ కుమార్

**రూ.30వేల ఫీజు మాఫీ చేయించిన డీఎస్పీ**



**పెద్దపల్లి, ప్రభాతవార్త.** నిరుపేద విద్యార్థికి డీఎస్పీ ఎదుల కిషోర్ అండగా నిలిచారు. హనుమకొండ జిల్లా కాజీపేట్ విష్ణుపురికి చెందిన తూముల ఆదిత్య రామ్ అనే పేద విద్యార్థికి ఈ విద్యా సంవత్సరం 9వ తరగతి చదువుతున్నాడు. అతనికి బట్టుపల్లి కేంద్రీయ విద్యాలయంలో తొమ్మిదవ తరగతిలో సీటు వచ్చింది. ఇతను ప్రైవేట్ పాఠశాలలో 8వ తరగతి వరకు విద్యను అభ్యసించాడు. 9వ తరగతి టిసి అవసరం ఉండగా, సదరు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం తమకు 30 వేల రూపాయల ఫీజు డ్యూ ఉన్నాడని, ఫీజు చెల్లిస్తేనే టీసీ ఇస్తామని చెప్పడంతో సదరు విద్యార్థి తల్లిదండ్రులు డీఎస్పీ ఎదుల కిషోర్‌ను ఆశ్రయించి విషయాన్ని వివరించారు. సకాలంలో టీసీ ఇస్తేనే కేంద్రీయ విద్యాలయంలో తమ బాబుకి అడ్మిషన్ ఉంటుందని, లేకపోతే తొలగిస్తారని డీఎస్పీకి తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన డీఎస్పీ ఎదుల కిషోర్ పపాఠశాల యాజమాన్యంకు ఫోన్ చేసి 30 రూపాయల ఫీజును మాఫీ చేయించి, టిసి ఇప్పించారు. దీంతో ఆ విద్యార్థిని తల్లిదండ్రులు కెవిలో చేర్పించారు. పేద విద్యార్థి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసిన డీఎస్పీ ఎదుల కిషోర్ కుమార్‌కు ఈ సందర్భంగా విద్యార్థి, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## జల దోపిడి బనకచర్ల ప్రాజెక్టుపై అవగాహన

**సుల్తానాబాద్, ప్రభాతవార్త**



సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు గురువారం బనకచర్ల ప్రాజెక్టుపై మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ రాజోజుల శివకుమార్ మాట్లాడుతూ జల్ల దోపిడీపై జరుగుతున్న వాటిని వివరించారు. ప్రతి గ్రామంలో ప్రజలందరికీ తెలిసే విధంగా పార్టీ నాయకులు జెడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్ విండో మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, మాజీలు మొదలైన కార్యకర్తలు జల దోపిడీపై ప్రజలకు వివరించాలని పిలుపునిచారు. ఈ కార్యక్రమంలో గాజుల అరుణ్, మనోజ్, సాయి, సురేష్, సంపత్ కుమార్, పాల్గొన్నారు

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కుటుంబానికి అండగా నిలిచినా ఎమ్మెల్యే**

**గంగాధర, ప్రభాత వార్త..** మండల కేంద్రం లోని లక్షీ ౖదేవిపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్షి ౖ భర్త తాళ్ల రవి గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో అప్పులు చేసి గ్రామంలో అభివృద్ధి పనులు చేయించారు. పనులకు సంబంధించి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటూ చేసిన అప్పులు తీర్చే మార్గం లేక మనస్థాపానికి గురై గత పది రోజుల క్రితం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే అలగే తాళ్ళ రవిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి భరోసా కల్పించారు. ఇచ్చిన భరోసా ప్రకారం రవి చికిత్స కోసం దాదాపు 4 లక్షల రూపాయలు ఖర్చులు కాగా ఎమ్మెల్యే సత్యం పూర్తిగా ఖర్చులు భరించి రవికి చికిత్స చేయించారు.బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సర్పంచ్ కుటుంబం అని చూడకుండా పార్టీలకు అతీతంగా మానవత్వంతో రవికి చికిత్స చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు అభినందనలు వెల్లువెత్తాయి. తమ కుటుంబానికి అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకున్న మేడిపల్లి సత్యం కు తాళ్ల రవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# వెంకట్రావు పేటలో ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు


<u>*భీమారం, ప్రభాతవార్త :*</u>

రాష్ట్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా ప్రసిద్ధి చేసిన జనహృదయ నేత కేటీఆర్ ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు బంగారు దీపక్ మాట్లాడుతూ తెలంగాణ రాజకీయాల్లో మాజీ మంత్రి కేటీఆర్‌ది ఓ ప్రత్యేక స్థానమని, మలిదశ ఉద్యమం నుంచి పుట్టు కొచ్చిన అసలుసిసలు తెలంగాణ వాది ..మాజీ ఐటీ పురపాలక మంత్రి కేటీఆర్ అన్నారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనేందుకు అమెరికాలో చేస్తున్న ఉద్యోగాన్ని సైతం వదిలి 2004 నుంచి పరోక్ష రాజకీయాల్లోకి వచ్చారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ మడమతిప్పని పోరాటం చేశారని తెలిపారు. 2018లో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టి పార్టీని ప్రజలకు చేరువ చేయడంతోపాటు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొంటూ ముందుకుసాగుతున్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాటిపెల్లి మల్లారెడ్డి, సుధావేణి గంగాధర్, కాటిపల్లి మహేష్, గుడిసెల రాజు, గుడిసెల గంగాధర్, సిపిరిశెట్టి రాజన్న, గాజుల కొండయ్య, కానుగంటి రాజేశం, కొంక గంగాధర్, పోతరాజు శ్రీనివాస్, సురుకంటి భూమన్న, పంచాయతీ మల్లయ్య, తాటిపల్లి చిన్న రామన్న, తదితరులు పాల్గొన్నారు.



**మేడిపల్లిలో....**మేడిపల్లి : మండలం కేంద్రం లో టిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు కల్వకుంట తారకరామారావు జన్మదిన సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల అధ్యక్షులు సత్తిరెడ్డి, అజిత్ రావు, మకిలి దాస్, దేశవేని కృష్ణ, కాచర్ల సురేష్ , నేనుట్ల ప్రభాకర్, ఆదిరెడ్డి, రాజేందర్, లక్ష్మణ్, అజీమ్,డబ్బా బాబు గౌడ్, ఆర్మూరి వంశీ, వెంకన్న,హైమద్, చారి, నారాయణ గౌడ్, సోమా నరేష్, ముక్కెర గంగాధరి, వెంకటేష్, నందు, సామ్, రవీందర్ రెడ్డి, జలపతి రెడ్డి , గంగారెడ్డి, మంతెనీ రాజేందర్, తప్ప లింగం, ఆర్మూరి హరీష్, తిరుమల, మల్లేష్, తునికి శంకర్, సభ్యులు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



## ఘనంగా బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదినోత్సవ సంబరాలు

<u>*కోరుట్ల, ప్రభాతవార్త :*</u>



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఐటీ సెక్టార్ దిక్సూచి రేపటి తెలంగాణ అభివృద్ధి ప్రదాత , ఎల్లప్పుడూ పేద ప్రజల గురించి ఆలోచించే నాయకుడు, మన పార్టీ కార్యకర్తలను, యువకులను కంటికి రెప్పలా కాపాడుకునే నాయకుడు, తెలంగాణ డైనమిక్ లీడర్ కేటీఆర్ జన్మదిన దినోత్సవ వేడుకలు కోరుట్ల పట్టణ, మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కోరుట్ల ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో ఘనంగా కేకు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కోరుట్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మాజీ జిల్లా రైతు సేవా సమితి అధ్యక్షులు చీటి వెంకట్రావు , మైనార్టీ అధ్యక్షులు ఫహీం, తాజా మాజీ సర్పంచులు కేతి రెడ్డి భాస్కర్, అంజయ్యా వనతడుపుల, సందయ్య నరేష్, సత్యనారాయణ, తాజా మాజీ కౌన్సిలర్ లు ముజఫర్ అహ్మద్, పేర్ల సత్యం, యువ నాయకులు రాజకుమార్, పొట్ట సురేందర్, గంగాధర్, అర్బజ్, గేల్లా శ్రీను , విజయ్ శేఖర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ని విమర్శించే అర్హత బీజేపీ అధ్యక్షునికి లేదు

<u>*మేడిపల్లి, ప్రభాతవార్త :*</u>



కాంగ్రెస్ పార్టీ ని విమర్శించే అర్హత బీజేపీ అధ్యక్షునికి లేదని మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ని విమర్శించే అర్హత బీజేపీ నాయకులకు లేదన్నారు. గ్రామంలో ఇటీవల మరణించిన గోడిసెల గట్టయ్య గారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇచ్చారని దుస్ప్రచారం చేసిన బీజేపీ మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంపై మండలంలో ఏ గ్రామానికి అయినా చర్చకు రావాలి అని బీజేపీ మండల నాయకులకు సవాల్ విసిరారు .మండలంలో 262 ఇల్లుమంజూరి వచ్చా యని కుల మతాలకు , పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చినామని, ఎక్కడన్న కాంగ్రెస్ కార్యకర్తలకు ఇల్లు కూల్చి ఇల్లు ఇచ్చినట్టు గాని భూమి, ఇల్లు ఉన్నా వాళ్లకు గాని ఇల్లు ఇచ్చినట్టు వుంటే నిరూపించాలన్నారు.బీసీ బిడ్డ ఆది శ్రీనన్నా మన మండలానికి కని విని ఎరగని రీతి లో అభివృద్ధి పృథ లో నడిపిస్తుంటే ఓర్వలేక ప్రతిపక్షాలు ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మేధారి లాజర్, మాజీ సర్పంచ్ బొంగోని రాజగౌడ్, సినియర్ నాయకులు ఉరుమడ్ల నర్సయ్య, ప్యాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గడ్డం జలంధర్ రెడ్డీ, కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కెం జలంధర్ గౌడ్, మరిపెల్లి స్వామి గౌడ్, చిట్యాల రాజేష్, ముక్కెర రమేష్, వేముల లింబాద్రి, డప్పు ప్రేమ్ సాగర్, కుంట శంకర్, జంగిలి నరేష్, దామెర, సల్మాన్, ఎండీ అన్వార్, ముస్కెం నారాయణ, దేశెట్టి గంగాధర్, కుంట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

<u>*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*</u>



కోరుట్ల నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను వెంటనే చేపట్టాలని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం లోని చెడిపోయిన రోడ్లు, మురికి కాలువలు, కల్లూరు, సంగెం వాగు, యామాపూర్, ఫకీర్ కొండాపూర్ వాగులపై వెంటనే బ్రిడ్జిలు నిర్మాణం పనులను చేపట్టాలన్నారు. ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీని వెంటనే తెరిపించి చెరుకు రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు రాజ గణేష్, పాతర్ల విజయ్, ఎండి రఫీఉద్దీన్, మహాదేవ్, బాలే మారుతి, ఎనుగందుల శ్రీనివాస్, ఎండి షాదుల్లా, చందు, మాధవరెడ్డి, రాజేందర్ తెలుగు యువత నాయకులు నదీమ్, సిద్ధు, సందీప్, ఆసిఫ్ తెలుగు మహిళ నాయకురాలు కే దివ్య, జ్యోతి, పద్మ, మాల శ్రీ, శాంత,అంజలి, విజయ, కళ్యాణి, లీల,తదితరులు పాల్గొన్నారు.

# ఎరువు తయారీపై అవగాహన

<u>*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :*</u>

కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు కోరుట్ల మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయో మైనింగ్ విధానం, ఇంటి నుంచి వచ్చే చెత్తను తడి పొడి హానికర చెత్తగా వేరు చేసి ఇవ్వకుంటే జరిగే అనర్థాలను వివరించారు. డ్రై రీసోర్స్ కలెక్షన్స్ సెంటర్ నీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యుల కు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ మున్సిపల్ వాహనాలకు అందించాలని, తడి చెత్త నుండి ఎరువుల తయారీ గురించి, పొడి చెత్తను డిఆర్సిసి లో ఏ విధంగా వేరు చేస్తారు, పొడి చెత్తను రీసైక్లింగ్ కు ఏ విధంగా పంపిస్తారు అనే విషయం పైన మున్సిపల్ కమిషనర్ రవీందర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్



శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మి, అకౌంటెంట్ ఆఫీసర్ శివ, ఇన్చార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి , సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్,టీ.ఎం.సి శ్రీరామ్, సి.ఓ లు సంధ్య, గంగరాణి మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా కుందూరు శ్రీనివాస్ రెడ్డి

**గోదావరిఖని, ప్రభాతవార్త.** రామగుండం ఏరియా క్లెన్ లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా కుందూరు శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత ఐదు రోజులుగా జరుగుతున్న పరిణామాల వల్ల మనస్థాపానికి గురైన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేశారు. మళ్లీ సంఘ సభ్యుల కోరిక మేరకు కుందూరు శ్రీనివాస్ రెడ్డిని తిరిగి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మళ్లీ ఎన్నికైన కుందూరు శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రామగుండం ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**భీమారం, ప్రభాతవార్త :**



వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు టీపీసీసీ గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు, భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. గ్రామానికి చెందిపడాల గంగరాజం రూ.1 లక్ష, అందె అరుణ్ కుమార్ రూ. 60 వేలు, సుధవేని రాజన్న రూ.25 వేలు, కొత్తపల్లి అనురాధ రూ.23 వేలతో రూ. 2 లక్షల 8వేల విలువ కలిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ గోపిడి మహిపాల్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి హరీష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉమ్మడి రవి, మండల సీనియర్ నాయకులు నర్సింగరావు, చిట్టిరెడ్డి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు తెగిన రోడ్డు....

-- ప్రవహిస్తున్న చెక్ డ్యామ్, మానేరు వాగు....

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎగువ ప్రాంతల నుండి వచ్చి చేరిన వర్షపు నీరుతో గురువారం మామిడాల పల్లి గ్రామ కొక్కెర కుంట ఉప్పొంగడముతో నిర్మాణములో ఉన్న ప్రధాన మట్టి అప్రోచ్ రోడ్ తెగి పోవడంతో కరీంనగర్, జమ్మికుంటకు వెళ్ళవలసిన బస్సులు వయా ఊటూరు మీదుగా పోతున్నాయి. ఇదిలా ఉండగా మండలములో భారీ వర్షాల ప్రవాహంతో వీణవంక మండలంలోని మానేరు వాగు, చెక్ డ్యామ్ లు ఉప్పొంగుతున్నాయి. నేటి వరకు ఎలాంటి ప్రాణ నష్టాలు జరుగలేదని అధికారులు, ప్రజలు తెలిపారు.

## కార్యకర్తలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు దిశా నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంతా సురేష్

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ క్లస్టర్ లోని కల్లెడ తక్కలపెల్లి సంగంపల్లి సోమన్ పల్లె గుల్లపేట అనంతరం హబ్సీపూర్ పోలాస గుట్రాజ్ పల్లె గ్రామ ముఖ్య నాయకులు కార్యకర్తలతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి దిశ నిర్దేశం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన సిద్ధంగా ఉండాలని మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాల్లో సారీ ప్రజలు మోసపోకుండా కాంగ్రెస్ వైఫల్యాలు ఎండగట్టాలని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆనంద్ రావు పాక్స్ చైర్మన్లు సందీప్ రావు మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ లు జక్కుల తిరుపతి బుర్ర ప్రవీణ్ గౌడ్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు మాజీ ఉప సర్పంచ్ గంగాధర్ నాయకులు గంగన్న శ్రీపాల్ మోహన్ తిరుపతి ఎడ్ల లక్ష్మీ ృ సత్తన్న భూమన్న మల్లేశం మహేష్ మల్లయ్య గంగన్న గంగన్న లక్మన్ రాజేశం అనిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# ఆంక్షలు లేకుండా రైతులకు బ్యాంకులు రుణాలివ్వాలి

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త*

:జగిత్యాల జిల్లాలోనీ రైతులకు రుణలిచ్చేందుకు బ్యాంకులు వివిధ రకాల ఆంక్షలు విధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కలెక్టర్ జోక్యం చేసుకుని రైతులకు రుణాలిచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సూచించారు.గురువారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూరాష్ట్రంలో రైతుల భూములకు సంబందించిన పట్టాదారు పాసుబుక్కులు తనాఖ పెట్టుకోకుండానే బ్యాంకులు పంట రుణాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలున్నప్పటికి జగిత్యాల జిల్లాలో బ్యాంకులు రైతులకు తనాఖ లేకుండా రుణాలు ఇవ్వడంలేదని వాపోయారు.అలాగే పట్టాదారు పాస్ బుక్కులు జారీ చేయబడినటువంటి అసైండ్ భూములకు సైతం పంట రుణాలివ్వాలన్నారు.

# డిగ్రీ ప్రవేశాల కోసం చివరి విడతగా దోస్త్ స్పెషల్ ఫేస్ షెడ్యూల్ విడుదల

*జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..*

2025 26 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ లో అడ్మిషన్ పొందేందుకు రూపొందించబడిన దోస్త్ (డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్, తెలంగాణ) చివరి విడతగా స్పెషల్ ఫేస్ నోటిఫికేషన్ ను ఉన్నత విద్యామండలి జూలై 24 న విడుదల చేయడం జరిగిందని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ , దోస్త్ కన్వీనర్ జి.చంద్రయ్య సంయుక్త ప్రకటనలో తెలియజేయడం జరిగింది.దోస్త్ స్పెషల్ ఫేస్ షెడ్యూల్ ప్రకారం విద్యార్థులు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జూలై 25వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, జూలై 25 వ తేదీ నుండి జూలై 31 వరకు వెబ్ ఆప్షన్ ప్రక్రియ ద్వారా కళాశాలలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.ఆగస్టు 3న స్పెషల్ ఫేస్ అడ్మిషన్ల అలాట్మెంట్ ప్రకటించడం జరుగుతుందని, ఆగస్టు 3 నుండి ఆగస్టు 6 వరకు సీట్లు పొందిన విద్యార్థులు ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ ను పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని, ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్ట్ చేసుకున్న విద్యార్థులు ఆగస్టు 4 నుండి ఆగస్టు 6వ తేదీ లోగా కళాశాలలో ఒరిజినల్ టిసి మరియు ఇతర సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో వచ్చి రిపోర్టు చేయవలసి ఉంటుందని, విద్యార్థి ఆన్లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేయకపోయినా మరియు కళాశాలలో సిసిఓటిపితో రిపోర్ట్ చేయకపోయినా సీటు రద్దు అవుతుందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె రామకృష్ణ తెలియజేశారు. స్పెషల్ ఫేస్ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు అడ్మిషన్ పొందుటకు చివరి అవకాశం అని విద్యార్థులందరూ స్పెషల్ ఫేస్ అవకాశాన్ని ఉపయోగించుకొని అడ్మిషన్ పొందాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలియజేయడం జరిగింది. దోస్త్ స్పెషల్ ఫేస్ నోటిఫికేషన్ ప్రకారం ఇప్పటివరకు మూడు విడతలలో అడ్మిషన్ పొందని విద్యార్థులు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించకుండా స్పెషల్ ఫేస్ లో పాల్గొనవచ్చును. ఇదివరకు దోస్తు ద్వారా రిజిస్ట్రేషన్ చేయని విద్యార్థులు 400 రూపాయల రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి స్పెషల్ ఫేస్ లో పాల్గొనవచ్చునని, సీసీఓటిపి ద్వారా ఇదివరకే కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు స్పెషల్ ఫేస్ ద్వారా అవకాశం ఉండదని తెలియజేయడం జరిగింది.

## వైశ్య భవన్ లో ప్రతి అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమం

*జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:*

జిల్లా కేంద్రం వైశ్య భవన్ లో కొందరు ప్రముఖులు ఏకమై ప్రతి అమావాస్య రోజు 500 మంది పేద ప్రజలకు అన్న ప్రసాదం అందించడానికి నిర్ణయం తీసుకున్నారు 500 మంది సభ్యులు ప్రతి నెల తమవంతుగా 200 రూపాయలు ఇవ్వడానికి నిశ్చయించుకోవడం జరిగింది. అట్టి నిధితో ప్రతి నెల అన్న ప్రసాదం అందిస్తున్నారు. ఈరోజు రెండవ మాసం. 500 మందికి అన్న ప్రసాదం అందించారు. ఇలాగే ప్రతి మాసం అన్న ప్రసాదం అందిస్తామని నిర్వాహకులు చకినం ప్రసాద్, వెంకటరమణ, వూటూరి అశోక్ బాబు, తాటికొండ శ్రీనివాసు తెలిపారు. ఈ నాటి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మెన్ గిరి నాగభూషణం, వాసవి మాతకు పూజలు చేసి అన్న ప్రసాదం ప్రారంభించారు

## జగిత్యాల మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

*జగిత్యాల రూరల్ ప్రభాతవార్త*



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామానికి చెందిన నాయకులు పల్లికొండ నరేష్ తండ్రి చిన్న రాజం గుండె పోటు తో మరణించగా గ్రామానికి చెందిన పడిగల భూమారెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం హబ్సిపూర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ సఫాయి కార్మికురాలు పొడిటీ లక్ష్మి ృ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అదే గ్రామానికి చెందిన కారం నర్సయ్య ఉపాది నిమిత్తం మలేషియా వెళ్లి అక్కడ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట జగిత్యాల మండల నాయకులు గ్రామ నాయకులు యూత్ నాయకులు తదితరులు ఉన్నారు

## మాజీ మంత్రి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*



సిరిసిల్ల శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యుల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జులై 24న ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా మాజీ మంత్రులు గోడిశెల రాజేశం గౌడ్ కొప్పుల ఈశ్వర్ మరియు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దామోదర్ తెలంగాణ భవన్‌కు వచ్చి కేటీఆర్ ని ప్రత్యేకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మరియు తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ అయిన రాజేశం గౌడ్ మాట్లాడుతూ !!"శ్రీ కేటీఆర్ ఐటీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సంస్థలను రాష్టానికి తీసుకువచ్చి వేలాది మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారు. మున్సిపల్ శాఖ మంత్రిగా హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడమే కాకుండా, తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలకూ సమానంగా అభివృద్ధి అందించారు" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## అష్టలక్ష్మి సహిత శ్రీమన్నారాయణ దేవాలయంలో మూకశతి సంస్కృత శ్లోకాలు

*జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని శ్రీ అష్టలక్షి ృ సహిత శ్రీమన్నారాయణ దేవాలయంలో శివ శక్తి: గ్రూపు సభ్యులు కోటగిరి సంధ్య, సామ పద్మ, గార్ల ఆధ్వర్యంలో మూక పంచశతి ఆర్య శతకం లో 500 శ్లోకాలు ఉంటే, అందులో 200 శ్లోకాలు సామూహికంగా ఈరోజు ఆషాడం ముగిసే సమయంలో వచ్చే చుక్కల అమావాస్య రోజు మాతలు పఠించడం జరిగింది. అత్యంత కఠిన మైన మూకశతి సంస్కృత శ్లోకాలను మాతలు అలవోకగా చదవడం జరిగిందని, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం మాట్లాడుతూ జగిత్యాల పట్టణం ఆధ్యాత్మికతకు మారుపేరని అన్నారు. కార్యక్రమానంతరం భక్తులందరికీ నిర్వాహకులు అన్నప్రసాదం అందించారు.

# లోన్ సురక్ష పథకం కుటుంబానికి ఉపశమనం

*కొడిమ్యాల, ప్రభాతవార్త:*

స్వయం సహాయ సంఘాల ద్వారా అమలు చేస్తున్న లోన్ సురక్ష పథకం ఎంతోమందికి ఆర్థిక భద్రత కల్పిస్తుంది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని అఖిల స్వయం సహాయ సంఘం సభ్యురాలు మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో 2 లక్షల రూపాయల స్వయం సహాయ రుణం తీసుకొని బ్యాంక్ ప్రణాళిక ప్రకారం రుణాన్ని చెల్లిస్తూ ఇటీవల మరణించగా మరణానంతరం తెలంగాణ ప్రభుత్వం తరఫున బ్యాంకు ద్వారా తీసుకున్న మొత్తం రుణం లోన్ సురక్ష పథకం వర్తించి మాఫీ కావడంతో అట్టి చెల్లించిన మొత్తం రుణాన్ని తిరిగి సభ్యురాలి కుటుంబ సభ్యులకు యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ లోన్ సురక్ష పథకం ద్వారా రుణం మాఫీ అయినట్లు తెలిపారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించి లబ్ది పొందాలని, ఫైనాన్సులలో రుణాలు తీసుకోవద్దని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్డీవో గజానన్, ఫీల్డ్ ఆఫీసర్ వంశీ, అసిస్టెంట్ మేనేజర్ సంజయ్, బ్యాంక్ సిబ్బంది, బ్యాంక్ గోల్డ్ అప్రైజర్ ముమ్మడి స్వామి, సంఘాలకు సంబంధించిన కమ్యూనిటీ కోఆర్డినేటర్ మంగ, వివోఏ అన్నపూర్ణ, లబ్ధిదారులు ఉన్నారు.

# బి ఆర్ ఎస్ స్థానిక ఎన్నికల సనాక సమావేశం

.బీర్పూర్ ప్రభాతవార్త. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో స్థానిక ఎన్నికల సన్నాక సమావేశం బీర్పూర్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నేరెళ్ల సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాజా మాజీ జెడ్పి చైర్పర్సన్ దావా వసంత సురేష్ హజారు అయి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముఖ్య నాయకులు కార్యకర్తల తో సమావేశం నిర్వహించి వారికి దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని 10 సంవత్సరాలు కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ వైఫల్యాలు ఎండగట్టాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు.



# మెట్‌పల్లి వార్త

## తల్లిదండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు

సీనియర్ సిటిజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని, విస్మరిస్తే శిక్షార్హులేనని,చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జైలు శిక్ష ,జరిమానా తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు. మెట్ పల్లి డివిజన్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో గురువారం సంఘ కార్యాలయం(కళా నగర్)లో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం పై అవగాహన సమావేశంను నిర్వహించారు. కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. వృద్ధుల సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్దులైన తల్లి దండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి, నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలు చట్టంలో



ఉందన్నారు.మెట్ పల్లి డివిజన్లో వృద్ధుల కేసులను సత్వరం పరిష్కరిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్ కు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఎం అభి నందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సొదాల కమలాకర్, కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు,ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్,మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల సీనియర్ సిటిజేన్స్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రతకు చర్యలు

మున్సిపల్ కమిషనర్ మోహన్.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రతకు చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.పట్టణంలోని 8వ వార్డులో గురువారం ప్రజలతో కలిసి పారిశుద్ధ్య పనులను,పలు వార్డులలో వర్షపు నీరు భూమిలో ఇంకడానికి ఇంకుడు గుంతలు కట్టడాన్ని మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ.. 8,వ వార్డులో ప్రజలు చెప్పిన సమస్యలను విని,వెనువెంటనే సమస్య పరిష్కారం చేయించడం జరిగిందని,పలు వార్డులో మురికి కాలువల వెంట పిచ్చి మొక్కలు పెరిగిపోయినందున తొలగిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే వర్షం పడి రోడ్డుపై గుంతలు ఏర్పడటం వలన ఆ గుంతలలో డిస్మెంటల్ మట్టిని పోయించడం జరుగుతుందని,వర్షపు నీరు ఇంకడానికి మున్సిపల్ కార్యాలయం, స్టేడియంలో, డిఆర్సిసి సెంటర్లో,కొత్త బస్టాండ్ ల,నర్సరీలో తదితర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.మురికి కాలువలు ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం జరుగుతుందని ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈకార్య క్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, ఎండి నిజాం,అశోక్,నరేష్,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:



మాజీ మంత్రి,ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆదేశాల మేరకు మెట్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కేక్ కట్ చేసి జన్మదినోత్స వం వేడుకలు నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కాబోయే సిఎం రామారావ్ అని అన్నారుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు బోయిన్పల్లి చంద్రశేఖర రావు , మాజీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## షార్ట్ ఫిలిం డైరెక్టర్ చౌదరి శివకుమార్ కు ఘన సన్మానం

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



పట్టణం కి చెందిన లోకల్ టాలెంట్ మెట్పల్లి బ్యానర్ పై నిర్మించిన బెట్టింగ్ ఒక యువత కథ షార్ట్ ఫిలిం యూట్యూబ్లో ప్రజాద రణ పొందుతున్న శుభసందర్భంగా బెట్టింగ్ ఓ యువత కథ షార్ట్ ఫిలిం డైరెక్టర్ చౌదరి శివ కుమార్ ను మెట్పల్లి పెయింటర్స్!! పి ఓ పి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఏశమేని గణేష్ సంఘం సభ్యులతో కలిసి గురువారం శాలువకప్పి ఘనంగా సన్మానం చేశారు తమ తోటి పెయింటర్ సోదరుడు చౌదరి శివ కుమార్ తీసిన సినిమా సక్సెస్ అయినందుకు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు శివ చౌదరి మాట్లాడుతూ బెట్టింగ్ ఓ యువత కథ యూట్యూబ్ లో విడుదల చేసిన వెంటనే అత్యధిక ప్రజాదరణ పొందుతుందని అన్నారు. ఓ సందేశాత్మక చిత్రాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని తెలియజేశారు. చిత్రంలో నటించి, తోడ్పాటు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సంఘం అధ్యక్షుడు ఏశమేని గణేష్, ఉపాధ్యక్షుడు పొన్నాల ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి బిజినపల్లి మనోహర్, రైటర్ అంకమల్ల మహేష్, కార్యదర్శి కాతా వినయ్, జనగాం నరసింహులు, జనగాం సంపత్, మారంపల్లి రాజశేఖర్, సేలార్ ఖాన్, రాజయ్య, అబ్దుల్ వహీద్, అల్లాడి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడివో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని ఎస్సీ హాస్టల్ ను గురువారం కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో గుండె బాబు విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు, బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. అదే విధంగా వసతి గృహంలోని గదులను,



పరిసర ప్రాంతాల పరిశుభ్రతను కూడా పరిశీలించారు. వసతి గృహం పరిసరాల పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. మెనూను ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు వేడి వేడిగా, తాజాగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆహార నాణ్యతను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్ కు సూచించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని, ఈ దిశగా అందరూ కృషి చేయాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా ఎంపిడివో గుండె బాబు హాస్టల్ లోని వివిధ అంశాలను పరిశీలించి, మెరుగుపరచడానికి హాస్టల్ వార్డెన్ కు, అవసరమైన సూచనలను సూచించారు.

## వీణవంక పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక పోలీస్ స్టేషన్ ను గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కు రూరల్ సిఐ కే. లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి లు పూల మొక్కల తో స్వాగతం



పలికారు. సాయుధ దళ పోలీస్ వందనం స్వీకరించి, పూల మొక్కను పోలీస్ స్టేషన్ ఆవరణలో నాటారు. ప్రభుత్వ పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు ఆయన పోలీస్ తరపున గొడుగులు అందజేశారు. అనంతరం సిబ్బంది పరేడ్ ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది కి అందించిన కిట్ లను తనిఖీ చేసి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, కేటాయించిన విధులు, రికార్డ్ ల నిర్వహణ, సిసిటిఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా మండల పరిధిలోని రద్దీ ప్రాంతాల్లో, ముఖ్యమైన కూడల్లో ఏర్పాటు చేసిన పది సిసి కెమెరాలను ఏర్పాటును ప్రారంభించారు. వాటి ఏర్పాటుకు కృషి చేసిన ఎస్ఐ తిరుపతిని అభినందించారు. ఈ తనిఖీల్లో రికార్డుల నిర్వహణ, పర్యవేక్షణ బాగుందని సిఐ లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి లను సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవు

మండల వైద్యాధికారి డా.ఎల్లాల అంజిత్ రెడ్డి.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రత పాటిస్తే సీజనల్ వ్యాధులు దరిచేరవని మండల వైద్యాధికారి డాక్టర్ ఎలాల అంజిత్ రెడ్డి అన్నారు.మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో మండలం లోని రంగారావుపేట గ్రామంలో గురువారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా గ్రామంలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి,దీని యొక్క ప్రాముఖ్యతను డాక్టర్,సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు.ఈసందర్భంగా వైద్యాధికారి అంజిత్ రెడ్డి మాట్లాడుతూ..ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వల్ల దోమల వ్యాప్తి పెరుగుతుందని,దానివల్ల మలేరియా,డెంగ్యూ,చికెన్ గన్యా, మెదడు వాపు లాంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుందని తెలిపారు.ఇంటి పరిసరాలలో నీరు ఉండకుండా డ్రై డే నిర్వహించాలని,పరిసరాల్లో ఉండే చిప్పలు, టైర్లు, పూల కుండీలు, నీటి తొట్టిలు , కూలర్లు మొదలైన వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకున్నట్లయితే దోమల వల్ల వచ్చే వ్యాధులు నివారించవచ్చని అన్నారు.అలాగే ఇంటింటికి వెళ్లి అసంక్రమిత వ్యాధుల( నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ) బిపి ,షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని,ఫీవర్ సర్వేలో జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించామన్నారు.ఈకార్యక్రమంలో ఏఎన్ఎం ప్రియదర్శిని,పంచాయతి సెక్రటరీ కళ్యాణ్,అంగన్వాడి టీచర్ సుమలత,ఆశ వర్కర్ మమత,తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## ఘనంగా కేటీఆర్ బర్త్ డే వేడుకలు

*తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:*

.తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కేటీఆర్ బర్త్ డే వేడుకలను బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజబింకర్ రాజన్న ఆధ్వర్యంలో లక్ష్మి నరసింహా స్వామి ఆలయంలో కేటీఆర్ పేరిట ప్రత్యేక పూజలు చేసి, ఆలయం ఆవరణలో మొక్కలు నాటారు.పార్టీ కార్యాలయంలో కేసీఆర్ కిట్ల పంపిణీ,కేక్ కటింగ్ కార్యక్రమానికి సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కేటీఆర్ రాజకీయంగా మరింత ఎదిగి భవిష్యత్తులో ముఖ్యమంత్రి పదవి చేపట్టాలని,నిండు,నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. సిరిసిల్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు.అనంతరం పార్టీ కార్యాలయం ఎదుట సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారిలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్ రెడ్డి,జిల్లా సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు వేణు గోపాల్ రావు,ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి,జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్,బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, మాజీ సర్పంచ్ లు అంకారపు రవీందర్,ఎసిరెడ్డి రామ్ రెడ్డి,శివజ్యోతి,జక్కుల రవీందర్,ప్యాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్,నాయకులు నవీన్ రావ్,మదన్ రెడ్డి,మోతె మహేష్ యాదవ్,ఆత్మకూరి చంటి యాదవ్, ముత్యం రెడ్డి,బండి జగన్,కడారి నవీన్ రెడ్డి, కొత్త సంతోష్,గుండు ప్రేమ్,జగత్,ఆసాని శ్రీకాంత్ రెడ్డి,కడారి నవీన్ రెడ్డి,అనిల్ గౌడ్,అమర్ రావు,సద్దరోజ,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## ఆనందోత్సాహలతో కేటీఆర్ పుట్టినరోజు వేదికలు

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు పుట్టినరోజు వేడుకలు మండల అధ్యక్షులు గుజ్జల రాజిరెడ్డి ఆధ్వర్యంలో మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి మండలంలోని 230 కుటుంబల చిన్న పిల్లలకు కేసీఆర్ కిట్లను పంపిణి చేశారు మండల మాజీ జెడ్పిటిసి గుగులోతు కళావతి సురేష్ నాయక్,గుగులోతు శ్రీరాం నాయక్,వాంద్ పాషా,వీర్నపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి,గర్జనపల్లి మాజీ ఉపసర్పంచ్ దర్శనాల రామస్వామి,తిప్పవరం భాస్కర్, ప్రభాకర్, తులసి రాం, గద్దరాశి భగవంతం,ఉస్మాన్, సమల్ల దేవరాజు, రాజశేఖర్, లక్ష్మన్,గోగుల రమేష్, రాములు,గొల్లపల్లి నగేష్,గజన్ తదితరులు ఉన్నారు

## సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా

*సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త*

.సామాజిక మాధ్యమాల్లో మతవిద్వేషాలు రెచ్చగొట్టేల,ఒక వర్గాన్ని,పార్టీని టార్గెట్ గా చేసుకొని పోస్టులు పెట్టె వారిపై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై,వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారిపై,ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా పోస్టులు పెట్టె వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ప్రకటనలో తెలిపారు. సామాజికమధ్యమల్లో ట్విటర్,ఫేస్‌బుక్,వాట్సాప్,ఇతర సోషల్ మీడియా వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని, సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా ట్రాకింగ్ విభాగం ప్రతి పోస్టును నిశితంగా పరిశీలించడం జరుగుతుందని,జిల్లాలో సోషల్ మీడియా



విభాగం ద్వారా సోషల్ మీడియా పోస్టులపై 24 నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని అన్నారు. సామాజిక మధ్యమల్లో మతవిద్వేషాలు,ఒక వర్గాన్ని,పార్టీని టార్గెట్ గా,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులపై,వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారి సమాచారం సోషల్ మీడియా ట్రాకింగ్ సెల్ 8712537826 నంబర్ కి మెసేజ్ పంపించాలన్నారు.

## కేటీఆర్ యువతకు ఆదర్శప్రాయుడు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



నేటి యువతకు ఆదర్శప్రాయుడు కేటీఆర్ అని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కొనియాడారు.అధ్యక్షుడు పల్లె నర్సింహ్ రెడ్డి అధ్యక్షతన కేటీఆర్ జన్మదిన వేడుకల్లో గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమానికి హాజరైన వారికి కేసీఆర్ కిట్లు అందించారు.అనంతరం రాజరాజేశ్వర కళ్యాణ మండపంలో కార్యకర్తల సమావేశానికి మాట్లాడుతూ హైదరాబాద్ ను ఆర్థిక ప్రగతిలో అగ్రగామిగా తీర్చిదిద్దిన అలుపెరగని శ్రామికుడు కేటీఆర్ అన్నారు.తన చెమటను,రక్తాన్ని తన మేథస్సును తెలంగాణ ప్రజలకు అంకితం చేస్తున్న దార్శనికుడు అన్నారు.అనంతరం యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన గొప్ప మేధావి అని కొనియాడారు.అనంతరం ఆయా గ్రామాల్లో అకాల మరణం చెందిన కుటుంబ సభ్యులను రసమయి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ రొండ్ల తిరుపతి రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్తా, చెరుకు రాజిరెడ్డి,గొడుగు తిరుపతి,ఉడుతల వెంకటేశం,కేతిరెడ్డి వెంకట నర్సింహ్ రెడ్డి,తూటి పర్శరాములు,గొడిశెల జితెందర్ గౌడ్,ఒగ్గు నర్సయ్య,తడ్కపెల్లి భూమయ్య,ఎండ్ర చందన్,రఘు,సాధుల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో కోడిగుడ్ల సరఫరా

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఏడాదిపాటు కోడి గుడ్ల సరఫరా టెండర్ల పర్యవేక్షణకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.కోడిగుడ్ల సరఫరా టెండర్ల పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ చైర్మెన్ గా, జిల్లా విద్యాధికారి, ఆయా రెసిడెన్షియల్ విద్యాలయాలు బాధ్యులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సభ్యులుగా ఈ కమిటీ లో ఉంటారని వెల్లడించారు. ప్రభుత్వ వసతి గృహాల నుండి కోడిగుడ్ల ఇండెంట్ వివరాలు జిల్లా కలెక్టరేట్ కు సమర్పించాలని జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుండి నేరుగా సప్లయర్ కు అవసరమైన కోడిగుడ్ల ఇండెంట్ ను సమర్పించడం జరుగుతుందని, గత సంవత్సరం అడ్మిషన్లకు అదనముగా 10 విద్యార్థుల సంఖ్యను పెంచి ఇండెంట్ తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు కోడిగుడ్డు బరువు 45 గ్రాముల నుంచి 52 గ్రాముల ఉండాలని, ప్రతి మాసము రెండుసార్లు సప్లై చేయాలని, అర్హత, అనుభవం వారికి నిబంధనల



ప్రకారం కోడిగుడ్ల సరఫరా చేసే హక్కులు అందజేస్తామని , కోడిగుడ్ల సరఫరాలో ఆలస్యం చేస్తే పెనాల్టీలు విధిస్తామని కలెక్టర్ తెలిపారు. టెండర్ల విధానం, టెండర్లు ఆహ్వానం, తెరవడం తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, ఆయా విద్యాలయాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తఫా నగర్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

మాజీ మంత్రి సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు గురువారం గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో ఘనముగా జరిగాయి. జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. బాలింతలకు కేటీఆర్ గిఫ్ట్ స్మైల్ కింద కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోరి పెళ్లి నారాయణరావు, నాయకులు నరసింగరావు, బండ రమేష్, శివంది దేవేందర్, చిలుక అంజయ్య, ఈరవేణి రమేష్, కొక్కు వెంకటి లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



## కురుస్తున్న వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు బానోత్ రాజు నాయక్ గురువారం రోజు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు ప్రజలు అత్యవసరమైతేనే తప్ప బయటకు వెళ్ళారాదని సూచించారు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండరాదాని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలాని చిన్న పిల్లలు బయటకు వెళ్లకుండా చూడాలని ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని పురాతన తరగతి గదుల్లో కురుస్తున్న వర్షాల దృశ్య విద్యార్థులకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లితండ్రులు తమ పిల్లలను చెరువులు కుంటలు ప్రవాహంగా వచ్చే వాగుల వద్దకు వెళ్లకుండా చూడాలని అన్నారు కురుసున్న వర్షాలకు ఏవైనా ఘటనలు జరుగుతే సంబంధిత మండల ఎమ్మార్వో, స్థానిక ఎస్సై కి అధికారులకు వివరాలు తెలియజేయాలనీ కోరారు

## పదవి విరమణ పొందిన పోలీస్ అధికారికి సన్మానం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

వీణవంక పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందిన శ్రీనివాస్ గౌడ్ ను ఇల్లంతకుంట గౌడ సోదరులు గురువారం సన్మానించారు.గతములో స్థానిక స్టేషన్ లో తమ సేవలు అందించిన ఆయన ఇల్లంతకుంటకు విచ్చేసిన సందర్భంగా గౌడ సంఘం సభ్యులు శాలువాతో సత్కరించి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య,మాజీ ఎంపిటిసి కొయ్యడ భాస్కర్, వెంకటేశం, కొయ్యడ లింగయ్య,కొయ్యడ రాము,బందారి సతీష్, బందారి పరశురాం,బన్నీ పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టిన రోజున గిఫ్ట్ ఏ స్మైల

"వీర్నపల్లి ప్రభాత వార్త:మండలంలోని వీర్నపల్లి గ్రామానికి చెందిన యువతి తనచిన్నారి కొడుకు కు కేటీఆర్ పుట్టినరోజు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా తల్లి బిడ్డల భద్రత కోసం కేసీఆర్ కిట్ ఇవ్వడంతో ఆనందం వ్యక్తం చేస్తున్న ఓ తల్లి కొడుకు ఇలాంటి పుట్టినరోజులు కేటీఆర్ మరెన్నో జరుపుకోవాలని కోరుతూ, తనకు ఈ కిట్ ఇచ్చిన బి ఆర్ ఎస్ మాజీ ప్రజాప్రతినిధులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావు 49వ జన్మదిన వేడుకలు హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ ఆధ్వర్యంలో ఐటీ రంగంలో అనేక మార్పులు తీసుకొని వచ్చారని అన్నారు. ఆయన కృషితో అనేక ఐటి కంపెనీలు తెలంగాణ ప్రాంతంలో తమ బ్రాంచీలు స్థాపించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధిక, సురేందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, మాజీ కౌన్సిలర్లు అపరాజ ముత్యం రాజు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, రమాదేవి, గనిశెట్టి ఉమామహేశ్వర్, నాయకులు గందె శ్రీనివాస్, చందా గాంధీ, ఇరుమళ్ళ సురేందర్ రెడ్డి, నరేష్, కృష్ణ, ఇమ్రాన్, రోషేందర్, కొయ్యడ శ్రీదేవి, దిల్ శీను, మధుకర్, లక్ష్మణమూర్తి, డిష్ రమేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

**జమ్మికుంటలో....:**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలను గురువారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి



రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, ఆకినపెల్లి శిరీష, కొమ్ము నరేష్, పర్లపెల్లి రమేష్, బొద్దుల రవీందర్, మంద రాజేష్, పొనగంటి సందీప్, జాన్, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఇల్లందకుంటలో...:** బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ జన్మదిన వేడుకను కేక్ కట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకుడు జవాజి అనిల్, చింతల కౌశిక్, వెనిశెట్టి నాగరాజు, మహంకాళి రాజు, వొద్దుల ప్రశాంత్, సమ్మెట రామకృష్ణ, నల్లగొండ రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**వీణవంకలో...:**వీణవంక మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 48 వ జన్మదిన వేడుకలు మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వాల బాలకిషన్ రావు, మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి రాయ్‌శెట్టి లత శ్రీనివాస్, విండో డైరెక్టర్ కామిడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు పోతుల నర్సయ్య, అడిగొప్పుల సత్యన్న, వరలక్ష్మి స్వామి, నల్ల మమత తిరుపతి రెడ్డి, మ్యాక సమ్మయ్య, నారాయణ, బిఆర్ఎస్ నేతలు రమేష్, గొట్టే పుల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**కమలాపూర్ లో...:**కమలాపూర్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, ఇంద్రసేనారెడ్డి, నవీన్ కుమార్, లక్ష్మణ్ రావు, దుర్వేష్, రాజ్ కుమార్, నాయకులు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో సైకిళ్ల పంపిణీ

కమలాపూర్, ప్రభాత వార్త:



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలో మోదీ కానుకగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని, పాఠశాలలో నిర్వహించే స్పెషల్ క్లాసులకు సమయానికి చేరుకోవడానికి సైకిల్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పేదల కోసం పని చేసే నాయకుడని, భవిష్యత్తులో మరిన్ని అత్యున్నత స్థాయి పదవులు చేపట్టి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. మొత్తం 148 సైకిళ్లు పంపిణీ చేశారు. కమలాపూర్ బాలుర పాఠశాల, బాలికల పాఠశాలలో 68 సైకిళ్లు, పిఎం శ్రీ మోడల్ స్కూల్ లో 57 సైకిళ్లు, మర్రిపెల్లి గూడెంలో 23 సైకిళ్లు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో మిగతా పాఠశాలల్లో సైకిళ్ల పంపిణీ జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మండల నాయకులు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, నాసానీ రాజు, పుస్కూరి రాంబాబు, బూత్ అధ్యక్షులు శనిగరపు సంపత్, మార్గం చైతన్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక పోలీస్ స్టేషన్ ను గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కు రూరల్ సిఐ కే. లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి లు పూల మొక్కల తో స్వాగతం పలికారు. సాయుధ దళ పోలీస్ వందనం స్వీకరించి, పూల మొక్కను పోలీస్ స్టేషన్ ఆవరణలో నాటారు. ప్రభుత్వ పాఠశాలలోని 40 మంది విద్యార్తులకు ఆయన పోలీస్ తరపున గొడుగులు అందజేశారు. అనంతరం సిబ్బంది పరేడ్ ను, పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది కి అందించిన కిట్ లను తనిఖీ చేసి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతే కాకుండా హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, కేటాయించిన విధులు, రికార్డ్ ల నిర్వహణ, సిసిటిఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా మండల పరిధిలోని రద్దీ ప్రాంతాల్లో, ముఖ్యమైన కూడల్లో ఏర్పాటు చేసిన పది సిసి కెమెరాలను ఏర్పాటును ప్రారంభించారు. వాటి ఏర్పాటుకు కృషి చేసిన ఎస్ఐ తిరుపతిని అభినందించారు. ఈ తనిఖీల్లో రికార్డుల నిర్వహణ, పర్యవేక్షణ బాగుందని సిఐ లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి లను సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం హుజురాబాద్ తహశీల్దార్ కే. కనుకయ్యకు ఐక్య ఉపాధ్యాయ పోరాట సమితి నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యా, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 25 ను సవరించాలని, 60 మంది విద్యార్థులు దాటితేనే ముగ్గురు ఉపాధ్యాయులు అన్న నిబంధనను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డిఏ లను సత్వరమే విడుదల చేయాలని, పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని, జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.ఎస్ భాగాస్వామ్య సంఘాల నాయకులు, డిటిఎఫ్ అపెక్స్ కమిటి నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్. చక్రధర్, మండల ప్రధాన కార్యదర్శి బి. తిరుపతి రెడ్డి, చంద్రగిరి మల్లేశం, అల్లి శ్రీనివాస్, కే. వెంకటస్వామి, వేల్పుల రత్నం, వీరన్న నాయక్, జె. విక్రమ్, సదానందం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేశ్వర రావు సేవలు చిరస్మరణీయం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:





మాజీ ఎంపి, స్వర్గీయ వొడితల రాజేశ్వర రావు హుజురాబాద్ ప్రాంతానికి ఎనలేని సేవ చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో స్వర్గీయ రాజేశ్వరరావు 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతానికి, తెలంగాణ ఉద్యమానికి రాజేశ్వరరావు సేవలు మరువలేవని, ఈ ప్రాంత ప్రజలు ఆయనను పెద్దదొర అని ప్రేమతో పిలుచుకుంటారని అన్నారు. నేటి నాయకులు ఆయనకు స్ఫూర్తిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్, రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, డాక్టర్ ఎంవి సతీష్ కుమార్, డాక్టర్ కె. రవీంద్ర బాబు, డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ రావు, డాక్టర్ యోగేష్ పుండలిక్, డాక్టర్ బి. రమేష్, డాక్టర్ అనిల్, డాక్టర్ జి. మల్లయ్య, డాక్టర్ ఎన్. శశికళ, డాక్టర్ కే. మధులత, లైబ్రేరియన్ ఈ. రామకృష్ణా రావు, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ వీరు నాయక్, డాక్టర్ వేణు గోపాల్, డాక్టర్ కొమురయ్య, ఐవి రమేష్ కుమార్, విజయేందర్ శర్మ, అశోక్, శ్రీకాంత్, రమణ రావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయుత.. ఒడితల ప్రణవ్

**హుజురాబాద్ ఆర్టీసీ డిపోకు..**

**53కోట్ల ప్రయాణ చార్జీలు**

**ప్రభుత్వం చెల్లింపు..**



*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

నాడు అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో అధికారం చేపట్టిన రోజు నుండే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న విషయాన్ని అందులో మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 200కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు టికెట్లను అందజేసి, రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి 6800 కోట్లు ప్రయాణ చార్జీలను మహిళలకు ఆదా చేసారని, చరిత్రలో ఇది ఒక మైలురాయని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణాన్ని ఒడితల ప్రణవ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సందర్శించి బస్టాండ్ ప్రయాణికులకు ఉన్న వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఆర్టీసీ అధికారులతో కలిసి బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకం హుజురాబాద్ డిపో స్థాయిలో 20మాసాలలో మహిళలకు ఉచిత ప్రయాణంపై డిపో మేనేజర్ పలు అంశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌నేత ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ నాడు రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన 48గంటలలోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి, మహిళలకు ఆర్థికంగా చేయుతనిస్తున్నామని ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ ఆర్టీసీలో ఉన్న సమస్యలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పరిష్కరిస్తామని ప్రణవ్ తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఒక్క హుజురాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలో 1కోటి 34 లక్షల 2వేల 821మందికి 53కోట్ల ప్రయాణ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆదా చేసిందని ప్రణవ్ అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం 18నెలల్లో చేసి చూపిందని ప్రణవ్ అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని, విమర్శించిన వారే నేడు కితాబు ఇస్తున్నారని ఒడితల ప్రణవ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళ సంఘాలకు బస్సులు స్వయంగా నడుపుకునే ఆర్థిక వనరులను, అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా నడిపిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు.

**ఇళ్లు అందిస్తాం.. ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా కృషి చేస్తా..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో అర్హులైన పేదలందరికి ఇండ్లు దశల వారిగా అందజేస్తామని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అందరికి అందేలా కృషి చేస్తామని ప్రణవ్ బాబు సమావేశంలో వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం ప్రజలకు మేలు చేయాలని మంచి పనులు చేస్తుంటే స్థానిక శాసనసభ్యుడు కౌశిక్‌రెడ్డికి మింగుడుపడడంలేదని ఆయన అన్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఇండ్లైన హుజురాబాద్ నియోజకవర్గంలో పేదలకు ఇచ్చారా..? అని ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు. కట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను సైతం పంచలేదని, ఇప్పుడు ప్రజాప్రభుత్వంలో మొదటి విడుతగా 3500 ఇండ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని, బేస్‌మెంట్ వరకు నిర్మాణం జరిగిన ఇండ్లకు డబ్బులు ప్రభుత్వం బ్యాంకుల్లో జమచేసిందని ఈ విషయంపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి అవగాహన లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కౌశిక్‌రెడ్డి కళ్లు తెరిచి పెద్దవిగా చూస్తే అవి కనిపిస్తాయన్నారు. సన్న బియ్యం, రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ, రైతు భరోసా, రుణమాఫీ, 200యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, ప్రజా పాలనను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు దీవిస్తున్నారని ప్రణవ్‌బాబు కొనియాడారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించి, ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తుండగా, ఎన్నికలు వస్తున్న తరుణంలోనే బీజేపి, బిఆర్ఎస్ పార్టీల నేతలకు హుజురాబాద్ ప్రజలు గుర్తుకు వస్తున్నారని, వారి అభివృద్ధి ఆ రెండు పార్టీలకు అవసరంలేదని ప్రజల ఓట్లు మాత్రమే వాళ్లకు కావాలని కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఎన్నికలు జరిగి 20మాసాలు కావస్తున్న నియోజకవర్గాన్ని కన్నెత్తి చూడని నాయకులు సైతం ఎన్నికల కోసం నియోజకవర్గం వైపు చూస్తున్నారని ఆయన ఎద్దెవ చేసారు. ఎవరి రాజకీయ చీకటి ఒప్పందాలు ఎవరు చేసుకుంటున్నారో.. బీజేపి, బిఆర్ఎస్ నేతల నడవడికలను హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని నాటి నుండి బీజేపి, బిఆర్ఎస్ రెండు దొందు దొందేనని తాను చెబుతున్న విషయాన్ని ప్రణవ్ గుర్తు చేసారు. ఎవరి మాటలను ప్రజలు ఇక నమ్మే స్థితిలో లేరన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో కొద్ది రోజుల్లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాగ్రామాన మున్సిపాలిటీలతో సహా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఒడితల ప్రణవ్ వెల్లడించారు. హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెలాడుతుందని ఆయన తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రవీంద్రనాథ్, హుజురాబాద్ మార్కెట్ చైర్మన్ గూడురి రాజేశ్వరి స్వామిరెడ్డి, జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, జమ్మికుంట మండల అధ్యక్షులుపర్శురాములు రావు, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, ఇల్లందకుంట కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది కుమార్, వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సందమల్ల బాబు, సందమల్ల నరేష్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్న, కొడం రజిత, వేముల పుష్పలత, పుల్ల రాధ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట రాజేంద్రప్రసాద్, గూడెపు సారంగపాణి, నేరేళ్ల మహేందర్‌గౌడ్, మొలుగూరి సదయ్య, కొలిపాక శంకర్, దేశిని కోటి, ఎర్ర సతీష్‌రెడ్డి, సాయిని రవి, బొంగోని వీరన్న, అంబాల రాజు, ఖాజీపేట శ్రీనివాస్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ అధికారులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం

**మౌలిక వసతుల కల్పనకై 34 కోట్లు మంజూరు**

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ల నిర్మాణం త్వరగా పూర్తి కాబోతున్నాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని అర్ డి వో కార్యాలయం లో గురువారం అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీ మౌలిక సదుపాయాల కల్పన పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ. 20వేల మంది నివాస సదుపాయం కోసమే అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీ ప్రాజెక్ట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మౌలిక వసతుల కల్పన కోసం 34 కోట్లను మంజూరు చేయగా నీళ్ళు, నీళ్ల ట్యాంకులు, డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంకులు, కరెంటు,స్తంభాలు, మెయిన్ రోడ్డు లు తదితర వసతుల కోసం పనులు చేయడం జరిగింది .4520 ఇండ్ల కోసం అక్కడ నివసించే ప్రజలకు అత్యవసర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం,నేను,అధికారులు నిత్యం కృషి చేస్తున్నాం.విలీన ప్రాంతాలకు,అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 20 కోట్లు ఇటీవల మంజూరు చేయడం జరిగింది.20 కోట్ల నిధులతో మౌలిక సదుపాయాలు అయిహాస్పిటల్, స్కూల్స్, కమ్యూనిటీ హాల్, పోలీస్ స్టేషన్ ,బస్టాండ్, అంగన్వాడి కేంద్రం, అర్బన్ హెల్త్ సెంటర్, పార్కులు, ఓపెన్ జిమ్ ,ఇలా అనేక సౌకర్యాలు కల్పించాల్సి న అవసరం ఉంది.ఇందిరమ్మ కాలనీ,అర్బన్ హౌసింగ్ కాలనికి అతి త్వరలోనే మౌలిక సదుపాయాలు కల్పిస్తాము .ప్రాథమిక సదుపాయాల కల్పనకు అవసరమైన స్థలాన్ని అధికారులు గుర్తించాలి. ప్రజలకు అనువైన స్థలంగా ఉండాలి అన్నారు. సి డి ఎం ఏ ద్వారా అనుమతి రాగానే త్వరలోనేటెండర్లు కూడా పిలవడం జరుగుతుందని,అధికారులు ఆదేశగా పనులు చేపట్టాలని అన్నారు. అర్ డి వో మధుసుధన్,పీడీ హౌసింగ్ ప్రసాద్,కమిషనర్ స్పందన,ఎమ్మార్వో రామ్మోహన్, డి ఐ సర్వే విఠల్, డి ఈ మిలింద్, ఎ ఈ లు అనిల్, శరన్,ఎస్.కె కన్సల్టెన్సీ రంగారెడ్డి, రెవెన్యూ, మున్సి పల్ అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

### తాత సింగాపూర్ రాజేశ్వర్‌రావు అడుగుజాడల్లో.. మనమడు ప్రణవ్..

**రాజేశ్వర్‌రావు విగ్రహానికి ఘన నివాళి..**

**పేదలకు అండగా.. ఆశించిన వారికి**

**అక్షయపాత్రగా.. అదే తీరు.. అదే నడక..**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ఆనాటి రోజుల్లో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రాంతం నుండి రాజకీయ కురవృద్ధుడు.. రాజకీయ దీక్షపరుడు.. జగమెరిగిన బ్రాహ్మణుడు.. ప్రజలు ఎరిగిన పరోపకారి.. ఆయన సింగాపూర్ రాజేశ్వర్‌రావు. గల్లీ నుండి ఢిల్లీ వరకు సుపరిచితుడైన ఆయన 14వ వర్ధంతి గురువారం హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా జరిపారు. ఒడితల (సింగాపూర్) రాజేశ్వర్‌రావు అంటేనే ఆనాటి భారత ప్రధాని హుజురాబాద్ ప్రాంత ముద్దుబిడ్డ స్వర్గీయ పివి నర్సింహారావుకు కుడిభుజంగా దేశ రాజకీయాలు మొదలుకుని, సింగాపూరం వరకు ఆశించిన వారికి అక్షయపాత్రగా, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా, అన్ని రంగాలలో చేయుతనిస్తూ.. కలియుగ దానకర్ణుడిలా పేరు తెచ్చుకున్న సింగాపూర్ రాజేశ్వర్‌రావు అడుగుజాడల్లో ఆయన మనుమడు ఒడితల ప్రణవ్ హుజురాబాద్ ప్రాంత ప్రజలకు అనతికాలంలోనే ఏ దిక్కులేని పేద ప్రజలకు అక్షయపాత్ర నిలిచాడు అనడంలో అతిశయోక్తి లేదు. ఒడితల ప్రణవ్‌బాబు గత రెండు సంవత్సరాల క్రితం జూలై 24వ తేదిన ఆయన తాత ఒడితల రాజేశ్వర్‌రావు ఆశయాలను నెరవేర్చేందుకు అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా హుజురాబాద్-సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద తాత కాంస్య విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనుకొని పరిస్థితులలో యాధృచ్చికంగా ఎవరు ఊహించని రీతిలో హుజురాబాద్ ప్రాంత కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను తలకిందులు చేస్తూ, కాకలు తీరిన.. కరుడుగట్టిన కాంగ్రెస్ నేతలను పక్కనపెట్టి దేశ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌ను ఒప్పించి.. మెప్పించి.. హుజురాబాద్ శాసనసభకు జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి, అతి తక్కువ సమయంలో అత్యంత జనాధరన పొందిన నేతగా ప్రణవ్‌బాబు జిల్లా రాజకీయాలలో కేంద్ర బిందువుగా నిలిచాడు. ఆయన తాత రాజకీయాలలో బంధ్లు ఒడలవుతాయి.. ఒడలు బంధ్లవుతాయి.. ఓటమి, గెలుపులు రెండు సరిసమానంగా స్వీకరించే మనస్తత్వం ఉంటేనే రాజకీయాలలో రాణిస్తారని ఆయన తాత చెప్పిన రాజకీయ చాణక్య రాజనీతిజ్ఞతకు కట్టుబడి నాటి నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైన నిజజీవితంలో రాజకీయంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలలో అన్నింటికి నేనున్నానంటూ ప్రజలతో మమైకమవుతూ.. నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్న జన నేత ప్రణవ్ తాత అడుగుజాడల్లో కొనసాగుతూ వస్తున్నాడు. ప్రణవ్ మాట్లాడుతూ దేశమెరిగిన కాంగ్రెస్ నేత నాటి దివంగత నేత పివి నర్సింహారావు కుడిభుజంగా ఢిల్లీ రాజకీయాలలో వెన్నంటి ఉండి, మైనార్టీలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఐదు సంవత్సరాల పాటు కొనసాగించిన రాజకీయ ఉద్దండుని ప్రణవ్ కొనియాడారు. తాత ఆశయాలకు అనుగుణంగా మనమంత హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కలిసికట్టుగా పనిచేద్దామని, గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాగ్రామాన కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ఒడితల ప్రణవ్ తేల్చిచెప్పారు. తన తాత వర్ధంతికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికి పేరు పేరున ఒడితల ప్రణవ్ కృతజ్ఞతలు తెలిపారు. హుజురాబాద్ మార్కెట్ చైర్మన్ గూడురి రాజేశ్వరి స్వామిరెడ్డి, జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్, పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, జమ్మికుంట మండల అధ్యక్షులుపర్శురాములు రావు, పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, ఇల్లందకుంట కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది కుమార్, వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సందమల్ల బాబు, సందమల్ల నరేష్, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట స్వప్న, కొడం రజిత, వేముల పుష్పలత, పుల్ల రాధ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట రాజేంద్రప్రసాద్, గూడెపు సారంగపాణి, నేరేళ్ల మహేందర్‌గౌడ్, మొలుగూరి సదయ్య, కొలిపాక శంకర్, దేశిని కోటి, ఎర్ర సతీష్‌రెడ్డి, సాయిని రవి, బొంగోని వీరన్న, అంబాల రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## కాంగ్రెస్ నాయకులను వేధించిన వారినీ వదిలిపెట్టం

-- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు

-- ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:**



స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను వేధిస్తే తీవ్ర పరిణామాలుంటాయని, వేధించిన వారిని వదిలి పెట్టమని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ హెచ్చరించారు. పిసిసి ఉపాధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి హుజూరాబాద్ నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో, కమలాపూర్ లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి స్వయంగా నియోజకవర్గానికి ఏమీచేయలేక పోయినా కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అందించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కమలాపూర్ లో ప్రజలకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందిస్తే స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెక్కుల కాలం పూర్తి అయిపోయిన తర్వాత ఇచ్చాడంటే ఎంత నిర్లక్ష్యమో అర్థం చేసుకోవచ్చునని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోయిందని, కారుకు ఉన్న నాలుగు చక్రాలను నలుగురు పీక్కుపోయారని, కారు డ్రైవర్ ఫామ్ హౌస్ లో పన్నాడని, ఇకనైనా కౌశిక్ రెడ్డి ఇతర పార్టీల గురించి మాట్లాడడం మానేసి తన పార్టీలో ఉన్న పరేషాన్ పట్టించుకోవాలని సూచించారు. ఇకనైనా బిఆర్ఎస్ పార్టీ బిసిలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్లపై స్పందించ కుంటే కౌశిక్ రెడ్డిని నియోజకవర్గంలోని బిసిలు రాళ్లతో కొట్టి తరిమేసే పరిస్థితి వస్తుందని తీవ్రంగా దుయ్యబట్టారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుంచుకొని నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ నాయకులతో కలిసి గెలిపించుకునే బాధ్యత మాదే అని అన్నారు. అధిష్ఠానం ఎవరికి టికెట్ ఇచ్చినా, నియోజకవర్గ బాధ్యులు, జిల్లా నేతలను కలుపుకుని గెలిపించడానికి కృషి చేస్తానని చెప్పారు. అలాగే చుట్టూ 100 గ్రామాల నుండి వైద్యం కోసం వచ్చే జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి ఆసుపత్రిలో కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయిస్తానని అన్నారు. వ్యాపార కేంద్రమైన జమ్మికుంట నుండి హైదరాబాద్ కు లోగడ నిత్యం బస్సులు నడిచేవని వాటిని కూడా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి బస్సుల పునరుద్ధరణకు చొరవ చూపిస్తానని, బస్సులు ప్రారంభమైన మొదటి రోజు తానే స్వయంగా హైదరాబాద్ నుండి జమ్మికుంటకు బస్సులో ప్రయాణిస్తానని జమ్మికుంట ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు, కార్యకర్తల పిలుపు మేరకు కమలాపూర్ లో వివిధ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరుకాల వీరేశలింగం, పొనగంటి మల్లయ్య, ఎగ్గని శ్రీనివాస్, ఎర్రబెల్లి రాజేశ్వర రావు, వొల్లాల శ్రీనివాస్, పొనగంటి రవి, కృష్ణమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్, హనుమాన్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలనీలో వైద్య శిబిరం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో గురువారం డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 54 మంది కాలనీ ప్రజలకి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 4గురు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ఈ శిబిరానికి వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్తపోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్యా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత డ్రై డే ప్రత్యేకత గురించి దోమల నివారణ, అవి కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్లు రత్నకుమారి అరుణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు మంజుల, రజిత, ఆశా కార్యకర్తలు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా గూడెపు మొగిళి

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన గూడెపు మొగిలయ్య ని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గొర్రె మహేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. తన పై నమ్మకం తో ఈ పదవిని ఇప్పించిన హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు కి రుణపడి ఉంటానని, ప్రణవ్ బాబు, గొర్రె మహేందర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవిందర్ కి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ గూడెపు సారంగపాణికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొడేటి బిక్షపతి, విష్ణుదాస్ వంశీధర్ రావు, డాక్టర్ మోటం కుమారస్వామి, మాజీ ఎంపిపిలు తడుకు శ్రీకాంత్, మాట్ల రమేష్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్ రావు, బొల్లం రాజిరెడ్డి, చెరిపెల్లి రామచంద్రం, వ్యవసాయ మార్కెట్ పాలకవర్గానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు గూడెపు మొగిలయ్య కృతజ్ఞతలు తెలిపారు.



## కమలాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో సైకిళ్ల పంపిణీ



**కమలాపూర్, ప్రభాత వార్త:** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలో మోదీ కానుకగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని, పాఠశాలలో నిర్వహించే స్పెషల్ క్లాసులకు సమయానికి చేరుకోవడానికి సైకిల్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పేదల కోసం పని చేసే నాయకుడని, భవిష్యత్తులో మరిన్ని అత్యున్నత స్థాయి పదవులు చేపట్టి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. మొత్తం 148 సైకిళ్ల పంపిణీ చేశారు. కమలాపూర్ బాలుర పాఠశాల, బాలికల పాఠశాలలో 68 సైకిళ్లు, పిఎం శ్రీ మోడల్ స్కూల్ లో 57 సైకిళ్లు, మర్రిపెల్లి గూడెంలో 23 సైకిళ్ల పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో మిగతా పాఠశాలల్లో సైకిళ్ల పంపిణీ జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కట్కూరి అశోక్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, మండల నాయకులు పెండ్యాల ప్రభాకర్ రెడ్డి, నాసాని రాజు, పుస్కూరి రాంబాబు, బూత్ అధ్యక్షులు శనిగరపు సంపత్, మార్గం చైతన్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ బల్మూర్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చెన్నవేన రమేష్ కు ఇటీవల వివాహం జరగగా పిసిసి ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ గురువారం మడిపెల్లి గ్రామంలోని యువజన కాంగ్రెస్ నాయకుడు చెన్నవేన రమేష్ స్వగృహానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరకాల వీరేశలింగం, ఎర్రబెల్లి రాజేశ్వర రావు, ఉప్పుల సాంబశివ రెడ్డి, వొల్లాల శ్రీనివాస్, సదాశివ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మానసిక దివ్యాంగ పాఠశాలలో రాజేశ్వరరావు వర్ధంతి వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో గురువారం దివంగత వొడితల రాజేశ్వరరావు 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ వొడితల రాజేశ్వరరావు ఎన్నోసార్లు ఆశ్రమాన్ని సందర్శించారని, వారు ఆశ్రమానికి తగిన సహాయ, సహకారాలు అందించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న దివ్యాంగ విద్యార్థులందరికి పరంకుశం కృష్ణస్వామి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. చెల్పూరు బుచ్చిబాబు పండ్లు, స్వీట్స్, బిస్కెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పరంకుశం కృష్ణ స్వామి, చంద్రగిరి శ్రీనివాస్, సలీం పాషా, కొమురన్న, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుకాశి యాదగిరి గత నెల రోజుల క్రితం ప్రమాదంలో గాయపడ్డాడు. ఇదిలా ఉండగా నర్సింగాపూర్, వల్భాపూర్ గ్రామాల్లో పలువురి కుటుంబాలతో యాదగిరిని గురువారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రషీద్, దేవాదాయ ధర్మకర్త మధుకర్ రెడ్డి, కండె మహేందర్, సదయ్య తో పాటు తదితరులు ఉన్నారు.

# పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.** శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో పోలీస్ అధికారులు, సిబ్బంది సమ న్వయంగా, అనుభవం, నిబద్ధత, క్రమ శిక్షణతో పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ సూచించారు. నేరా సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో కమిషనరేట్ కార్యాలయంలో సిపి అర్ధ వార్షిక నేర సమీక్షా సమావేశాన్ని నిర్వ హించారు. డిసిపిలు, అడిషనల్ డిసిపి అడ్మిన్, ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు. సిపి ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండిరగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, ఛార్జిషీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమ్మోదెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, ఫోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గత ఆరు నెలల కాలంలో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తులో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, మొద్కలెన అంశాలపై పోలీస్



కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిధంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య, సైబర్ క్రైమ్స్ పై శ్రద్ధ పెట్టాలని, ప్రజలను అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఇతర కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీతోపాటు, శాస్త్రీయ పద్ధతిని కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, అనవసరమైన ఇష్యూలలో ఎవ్వరిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించకూడదని అన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తప్పక వీడియోగ్రఫి తప్పక చేయించాలని అన్నారు. ఈ సాక్ష్యంలో వీడియో, ఫోటో గ్రఫి అప్లోడ్ చేయాలని, అప్పుడు అవి నేరా దర్యాప్తు, నిందితులపై నేరా నిరూపణలో బలమైన సాక్ష్యం అవుతుందని, దానిని మార్చే అవకాశం ఎవ్వరికి ఉండదని అన్నారు. గతంలో నమ్మోదెన పెండిరగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సిందిగా, అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు. పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండం పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి ఉంటాయని సిపి తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ.భాస్కర్, పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, మంచిర్యాల ఎసిపి ఆర్.ప్రకాష్, గ్జెపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఎఆర్ ఎసిపి ప్రతాప్, కమిషనరేట్ పరిధి ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, సిఐలు, వివిధ వింగ్స్ ఇన్‌స్పెక్టర్‌లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు పరచని కాంగ్రెస్ ప్రభుత్వం

### హామీలు నెరవేర్చేంత వరకు పోరాడుతాం
### బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం అమలు పరచలేదని బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్ అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కలెక్టర్‌కు విన్నవిస్తూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్‌లో ఇచ్చిన రైతు డిక్లరేషన్‌ను ప్రభుత్వం తుంగలోకి తొక్కిందని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ కోసం 60శాతం మంది రైతులు 19నెలలుగా ఎదురు చూస్తున్నారని అన్నారు. ఖరీఫ్, రబీ కలుపుకుని ఎకరాకు ప్రతీ ఏడాది రూ.15వేలు చెల్లిస్తామని చెప్పి మొహం చాటేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు పంటలకు ఎగనామం పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6వేల చొప్పున చెల్లించి రైతుల ఊసురు పోసుకున్నదని అన్నారు. పంటల భీమాయోజన పథకాన్ని అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2లక్షల రుణమాఫీతోపాటు వరి, మొక్కజొన్న, కందులు, సోయాబీన్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరకు, జొన్న పంటలకు రూ.500 బోనస్ చెల్లించాలని, రైతుభరోసా ఎకరాకు రూ.15 వేలు, కౌలు రైతులకు



కూడా రైతుభరోస వర్తింపజేయాలని, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు, నకిలి విత్తనాలు విక్రయించే వారిపై కఠినంగా వ్యవ హరించాలని, సబ్సిడీపై వ్యవసాయ యాంత్రిక పరికరాలు అందించాలని, పండ్లతోటల రైతులను ఆదుకోవాలని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్ అమలు చేసేవరకు కాంగ్రెస్ పార్టీని నిలదీస్తామని, హామీలు నెరవేర్చేంత వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జంగ చక్రదర్ రెడ్డి, పల్లె సదానందం, నాయకులు అక్కపెల్లి క్రాంతి, బెజ్జంకి దిలీప్, భూషణవేణి శ్రీనివాస్ గౌడ్, చాట్ల కొండల్, కాసనగట్టు విజయ్, వెంకటేష్ కరుణాకర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా విహెచ్ఆర్ ఫౌండేషన్

### గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా 19 కుటుంబాలకు రూ.1.90లక్షల ఆర్థిక సహాయం
### సొంత గడ్డపై మమకారంతో పేదలకు సేవ చేసేందుకే వచ్చా
### విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి

**గోదావరిఖని, ప్రభాతవార్త.** రామగుండం పరిధిలోని బాధిత కుటుంబాలకు విహెచ్ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది. ఆటో కార్మిక, పేద బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా రూ.1.90లక్షల విహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో 19 మంది కుటుంబాలకు 10వేల రూపాయల చొప్పన ఈ ఆర్థిక సహాయం అందించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. యువతకి ఆదర్శం, తెలంగాణకు దిక్సూచిగా నిలిచిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రాంత పేద ప్రజలకు సేవ చేసేందుకు విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా వేలాది మందికి చేయూతనందించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో, రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు గురించి ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రజల పక్షాన పని చేసేందుకు పేదవారని ఆదుకునేందుకు విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కో ఆప్షన్ మెంబర్ తస్నిమ్ భాను, జాహిద్ పాషా, తాజా మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, అల్లి గణేష్, ఉదయ్, కొండా సురేష్, పోయిల రవి, మాజీ కార్పొరేటర్ అయిత శివ, అతరోద్దీన్, కదార్ల శ్రీధర్, నారమళ్ళ రమేష్, సప్ప అవినాష్, కడమండ శ్రీహరి, ఎలుకపల్లి అంజయ్య, సిగిరి రాము, మల్లేష్ ఎజాస్, షరీఫ్, రంగు దుర్గాప్రసాద్ తదితరులున్నారు.






# తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నికయ్యింది. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరెపల్లి మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ అందించిన బోధించు, సమీకరించు, పోరాడు అనే సిద్ధాంతంతో సంఘం పని చేస్తుందని అన్నారు. ఇదే సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సెక్రటరీ జనరల్ బక్క దానయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా మాజీ డిప్యూటీ సిఎం తాటికొండ రాజయ్య, అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా ఎన్‌పిడిసిఎల్ కంపెనీ సెక్రటరీ జనరల్‌గా అరెపల్లి శ్రీనివాస్, అధ్యక్షుడిగా రామస్వామిలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా ఎడిఈ రాందాస్, సుధాకర్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నాయకులు సిరిపల్లి కృష్ణ, శ్రీనివాస్, సంపత్, రవి వర్మ, కార్తీక్, మేకల నాగరాజు, పల్లె సదానందం, రమేష్, మల్లేశం తదితరులున్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త.** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామిని గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణిలో ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎఐటియుసి గెలిచిన తరువాత సింగరేణిలో పని చేస్తున్న పర్మనెంట్ కార్మికుల సమస్యల పరిష్కారంతో పాటు కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఇచ్చిన హామీ మేరకు కృషి చేస్తున్నామని, ఇందుకు సింగరేణి యాజమాన్యంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలపై మంత్రితో చర్చించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సింగరేణి అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలకు తగ్గకుండా నిర్ణయించి అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, స్థానిక నిరుద్యోగులకు, నిర్వాసితులకు సింగరేణి ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించాలని, సింగరేణి లో హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని తదితర సమస్యలపై వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 అధ్యక్షులు ఎం.ఎ.గౌస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.అక్బర్ ఆలీ, రాష్ట్ర నాయకులు యర్రగాని కృష్ణయ్య, అఫ్రోజ్ ఖాన్, కెడబ్ల్యు క్రిస్టోఫర్, కే.ప్రభాకర్, జెట్టి మల్లయ్య తదితరులున్నారు.



## ఎమ్మెల్యే చొరవతో రేవెల్లి గ్రామానికి ఆదర్శ పాఠశాల బస్సు

**గత ప్రభుత్వ హాయంలో ఇబ్బంది పడ్డ ఆదర్శ పాఠశాల విద్యార్థులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లల అఖిల్**



**చొప్పదండి. ప్రభాతవార్త,** మండల పరిధిలోని రేవల్లే గ్రామానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక చెరువుతో ఆదర్శ పాఠశాలకు వెళ్లే విద్యార్థుల కోసం బస్సు గ్రామానికి వస్తుందని యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు నల్లల అఖిల్ తెలిపారు విద్యార్థులు గత బిఆర్ఎస్ పాలనలో 10 సంవత్స రాల పాటు తమ రేవల్లే గ్రామం నుండి రాగంపేట వరకు కాలినడకన సైకిళ్లపై వెళ్లి ఆర్టీసీ బస్సు ఎక్కవాలని అన్నారు నాడు ఆర్టీసీ అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదని అన్నారు తమ గ్రామం నుండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లకు వివరించగానే వారు తక్షణమే ఆర్టీసీ ఉన్నత అధికారులతో మాట్లాడి రేవల్ల గ్రామం వరకు బస్సు ను నడిపిస్తున్నారని తెలిపారు దీనివల్ల విద్యార్థులకు ప్రయోజనం కలిగిందని అన్నారు ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లల అఖిల్ పలువురు గ్రామస్తులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

చొప్పదండి, ప్రభాతవార్త :



మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను గురువారం చొప్పదండి పట్టణంలోనితెలంగాణ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెల్మశ్రీనివాస్ రెడ్డి,పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లాగ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించి, ప్రపంచంలోని దేశాల సరసన తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపేందుకు కేటీఆర్ ఎంతో కృషిచేశాడని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కేటీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నారని అన్నారు. పట్టణాలకు మాత్రమే పరిమితమై ఉన్న ఐటీ రంగాన్ని కరీంనగర్ కు తీసుకువచ్చిన ఘనత కేటీఆర్ కే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరెపతిరావు, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు బందారపు అజయ్ కుమార్ గౌడ్, నాయకులు మాచర్ల వినయ్, నలుమాచు రామక్రిష్ణ,గన్ను శ్రీనివాస్డి, ఏనుగు స్వామిరెడ్డి, కొత్తూరి మహేష్, దండె కృష్ణ, గాండ్ల లక్ష్మణ్, బత్తిని సంపత్,జహీర్, మారం యువరాజ్,బీజవేణి రాజశేఖర్, కొత్తపల్లి లక్ష్మణ్బాబు, పిడుగు తిరుపతి,ముద్దం కుమార్, పెద్దెల్లి అనిల్, మావూరం మహేష్, నరేష్ రావన్, నితిష్, రాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దుట్ల విద్యుత్ ఉప కేంద్రంలో ఫీడర్ బ్రేకర్ ప్రారంభం

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం మద్దుట్ల లోని 33/11 కేవి విద్యుత్ ఉప కేంద్రంలో గురువారం కొత్తగా అమర్చిన ఫీడర్ బ్రేకర్ ను జగిత్యాల విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ అన్నాడి రాజిరెడ్డి ప్రారంభించారు, గతంలో మద్దుట్ల ఉప కేంద్రంలో ఒకే ఫీ డర్ బ్రేకర్ ఉండడంవల్ల గృహ వినియోగదారులకు వ్యవసాయ రంగానికి విద్యుత్ లో అంతరాయం ఉన్నందున, కొత్తగా అమర్చిన ఫీడర్ బ్రేకర్ వలన రెండు వేరు వేరు బ్రేకర్లు ఏర్పడడంతో విద్యుత్ సరఫరా లో వినియోగదారుల సమస్యలు, సరఫరాలో అంతరాయాలు తొలగిపోతాయని అధికారులు తెలిపారు, కార్యక్రమంలో మల్యాల ఏ డి ఈ రంగు మహేందర్ రావన్నపేట ఏఈ అకునూరు శ్రీనివాస్ తో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## మల్యాల లో ఘనంగా కేటీఆర్ బర్త్ డే వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు మల్యాలలో గురువారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బ్లాక్ చౌరస్తా వద్ద మండలంలోని పలు గ్రామాలకు చెంది బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచి టపాసులు పేల్చి వేడుకలు ఘనంగా నిర్వహించారు, బీఆర్ఎస్ జనగం శ్రీనివాస్ మాట్లాడుతూ, కేటీఆర్ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజల్ని కాపాడే క్రమంలో కొండగట్టు అంజన్న స్వామి వారి ఆశీస్సులతో అన్ని సందర్భాల్లో మనోధైర్యాన్ని, అందించి ముందుకు నడిపించాలని, రాబోయే రోజుల్లో తెలంగాణకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణను అభివృద్ధి కి పాటుపడాలని ఆకాంక్షి ంచారు, మాజీ ఎంపీపీ తైదాల శ్రీలత మాట్లాడుతూ, కేటీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ రాబోయే రోజుల్లో పార్టీ పిలుపిచ్చిన అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ మధుసూదనారావు , మండల కో అప్షన్ అజారుద్దీన్,సర్పంచ్ లు ఎడిపెల్లి అశోక్ , గడ్డం మల్లారెడ్డి ,రౌత్ రవి వర్మ, ఎంపీటీసీ దేవరాజాం, మాజీ సింగిల్ విండో చైర్మన్ అడువల సురేష్, సాంగ సత్తన్న, గడ్డం రాజేశం, దొంతరవేణి శేఖర్ , బెజ్జంకి చిన్న దుర్గయ్య , ఖాళీ కంటిస్వామి, పోచమ్మల ప్రవీణ్ కొంక నరసయ్య, బాలే సంజీవ్, మిట్టపల్లి దశరథం , తాటిపాముల రాజేందర్, కొండ బత్తిని త్రినాథ్, కోరుట్ల రవీందర్, రియాజ్, అనిల్ రెడ్డి, అమీర్ ,సత్య రెడ్డి, మిల్కురి మల్లారెడ్డి , గుర్రం మల్లేశం పంజాల శ్రీనివాస్ ,దూడ సురేష్ జేఎస్ గౌడ్ చంద్రయ్య శ్రీనివాస్ ,నగేష్, తిరుపతి గౌడ్ రమేష్ పోచంపెల్లి రాజమల్లు గుడిసె రవి ,కాంతయ్య అన్నపు తిరుపతి, చందు, అరుణ్, సుద్దాల నరస య్య పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

**చొప్పదండి ప్రభాతవార్త,** చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికీ చెందిన గడుగు లచయ్య (55), అంజలి (50) దంపతులు వ్యవ సాయ పనులు ముగించుకొని ఇంటికి వెళుతూ ఉండగా గుమ్లాపూర్ నుండి రామడుగుకి వెళుతున్న గుమ్లాపూర్ గ్రామ వ్యక్తి కి చెందిన కార్ ఢీ కొట్టడంతో ఇరువురికి తలకు తీవ్ర గాయాలు



అయ్యాయి గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం క్షతగాత్రులను స్థానికులువెంటనే గమనించిన ఆటోలో చికిత్స కోసం కరీంనగర్ కి తరలించారు గడుగు లచ్చయ్యకు తలకు తీవ్ర గాయాలు అయ్యి రక్తస్రావం అవుతున్నట్లు తెలిసింది ఆయన పరిస్థితి ప్రమాదకరంగా ఉందని సమాచారం.పోలీసులకి ఎలాంటి పిర్యాదు అందనందున్న కేసు నమోదు కాలేదని తెలిసింది

# చొప్పదండి వార్త



## 71 వ వసంతంలో కి భారతీయ మజ్దూర్ సంఘం

మల్యాల, ప్రభాతవార్త



భారతీయ మజ్దూర్ సంఘ ఆవిర్భావించి, 71వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మల్యాల మండలం మ్యాడం పల్లి లో బి ఎం ఎస్ అనుబంధ తాపీ మేస్త్రి సంఘం ముందు జెండాను ఎగరవేశారు, 1955 జులై 23 మధ్యప్రదేశ్ లోని భోపాల్ లో వివిధ దేశాల 39 మంది ప్రతినిధులతో ఏర్పడిన భారతీయ మజ్దూర్ సంఘ 70 వసంతాలు ముగించుకొని 71 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఇప్పటివరకు భారతీయ మజ్దూర్ సంఘ కార్మికుల కోసం ఎంతో కృషి చేస్తూ కార్మికుల వ్యతిరేక చట్టాల పైన పోరాటం చేస్తూ కార్మికుల శ్రేయస్సు ధ్యేయంగా నిస్వార్ధంగా పనిచేస్తూ ఈరోజు భారతదేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక యూనియన్ అంటే అది భారతీయ మజ్దూర్ సన్ఘ అని, ఆటో కార్మికులు , హమాలి, భవన నిర్మాణ కార్మికులు, బీడీ కార్మికులు ఆశ ,అంగన్వాడి, కార్మికుల కోసం నిరంతరం అండగా ఉంటుందని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ స్టేట్ కన్స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ అధ్యక్షులు ఎదులాపురం సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ తాపీ మేస్త్రి సంఘ అధ్యక్షులు కొత్తూరు నరసయ్య , దిండు రమేష్ రాజగంగయ్య, కొత్తూరు నాంపల్లి ,గుర్రాల నరసయ్య, ఒడ్నాల రవి. బాబులు పాల్గొన్నారు.

## అనుకుంటే సాధించలేనిది ఏది లేదు

**గంగాధర కాంప్లెక్స్ మీటింగ్ లో జిల్లా విద్యాధికారి చైతన్య జైన్**

**గంగాధర,ప్రభాత వార్త..** కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా విద్యాధికారి చైతన్య జైన్ గురువారం గంగాధర మండల కేంద్రంలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్ కు హాజరయ్యారు. గ్రంథాలయ కమిటీలు, నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించి పలు సూచనలు చేశారు. చదవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, సమాజంలో నిర్మాణాత్మక వ్యక్తిగా తీర్చిదిద్దుతుంది అని, చదివే అలవాటును ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థుల్లో పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచన చేశారు. సమాజంలో డిమాండ్ గా ఉన్న ఆంగ్ల మాధ్యమం మీద ఎక్కువగా శ్రద్ధ చూపించాలని, ఆంగ్లం నేర్పిస్తే ప్రపంచాన్ని చుట్టిరావచ్చు అని పిల్లల్లో ప్రేరణ కల్పించారు.మండలంలో విద్యాధికారి ప్రభాకర్ రావ్ సుమారు 689 నూతన ప్రవేశాలు పెంపొందించడం శుభసూచకమని, అనుకుంటే సాధించలేనిది ఏది లేదు అని తెలిపారు. పుస్తకాల బరువుపై వారు చేస్తున్న కృషి అభినందనీయం అని, త్వరలో ఆ ప్రయోగ పరిశీలన కోసం రాష్ట్ర స్థాయి బృందం రాబోతుందని వారి కృషిని అభినందించారు. పాఠశాలల్లో గ్రంథాలయ స్థితిగతులపై టీచర్లతో చర్చించి, వెంటనే ఆ దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులు ఉంటారని సమాజానికి తెలపడంలో ప్రగతి, మార్కులు, విద్యార్థుల ప్రవర్తన మార్పు, సృజనాత్మకత, భాగస్వామ్యం సూచికలుగా నిలుస్తాయని ఆ దిశగా ఈ విద్యా సంవత్సరం అందరం కలిసి ముందుకు వెళ్దామని అన్నారు. కరీంనగర్ లో ఇప్పటికే మార్పు ప్రారంభం కావడం శుభ సంకేతంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు తో పాటు రిసోర్స్ పర్సన్ శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

జూలపల్లి,(ప్రభాతవార్త):



జూలపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మద్దెల స్వామి, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సంకేండ్ల లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కోతకు గురైన రోడ్డు.

### కోట్ల నిధులు నీళ్ల పాలు అయ్యాయని స్థానికులు ఆరోపణ

.ఓదెల (ప్రభాతవార్త



ఓదెల మండల కేంద్రం నుండి కొలనూరు వరకు డబల్ రోడ్డు నిర్మాణం ఈ మధ్య కాలం లోనే వేశారు భారీ వర్షం వలన వరద ఉధృతి ఎక్కువ



ఉంటుందని స్థానికులు అధికారులకు తెలిపిన కానీ గుత్తేదారులు ఇచ్చే కమిషన్లకు ఆశపడి అధికారులు నాణ్యత పరిశీలనలో నిర్లక్ష్యం చేయడం వలనే కోట్ల నిధులను నీళ్ల పాలు అయ్యేలా చేస్తుంది అధికారుల నిర్లక్ష్యం వలన రోడ్డు వేసిన కొద్ది రోజులకే రోడ్డు పగుళ్లు ఏర్పడ్డాయని పగుళ్లు ఏర్పడ్డ స్థలంలో మళ్లీ రోడ్డు వేశారని ఓదెల నుండి కొలనూరు వరకు రెండు వరుసల తారు రోడ్డు రెండు రోజులుగా కురుస్తున్న వర్షపు నీటి ఉధృతి తాకిడికి రోడ్డు కొట్టుకుపోయి పెద్ద పగుళ్ళ ఏర్పడ్డాయి నిర్మాణానికి ముందే అధికారులు ఎత్తుపల్లాల స్థితిని వరద తాకిడిని అదేవిధంగా ముంపు ప్రవాహాలను గుర్తించి దానిని అధిగమించే పటిష్టత పై అంచనా రూపకల్పన చేస్తారు,కానీ ఇక్కడ అలాంటి పరిస్థితి లేదు కమిషన్ల కక్కుర్తితో కోట్ల నిధులు నీళ్లపాలు చేశారని స్థానికుల ఆరోపణ వినిపిస్తున్నాయి

## కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

.పెద్దపల్లి, (ప్రభాతవార్త.



భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర తొలి ఐటి శాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం హైదరాబాదులోని కేటీఆర్ నివాసంలో కలిసిన మాజీ ఎమ్మెల్యే కేటీఆర్ కు పుష్ప గుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ సుర శ్యామ్, బోయిని రాజమల్లయ్య, లతోపాటు పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం.



.రుద్రంగి (ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన లింగంపెల్లి నారాయణ అనే వ్యక్తి చెందిన లాండ్రి షాప్ గత వారం షాట్ షర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరిగి ఆస్తి నష్టం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రుద్రంగి మండల మాజీ ఎంపిపి గంగం స్వరూప మహేష్,కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా నారాయణకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన నారాయణ కు జీవనోపాధి అయిన లాండ్రి షాపు కాలిపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దిగావాత్ తిరుపతి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, మాడిశెట్టి ఆనందం, కంటే రెడ్డి, మంచే రాజేశం, చెప్పాల గణేష్, ఉప్పులుటి గణేష్, గెంటె ప్రశాంత్, అల్లూరి గంగారెడ్డి, కొడగంటి శ్యామ్, గంగారెడ్డి, రవి,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉన్నత పాఠశాలలో కిచెన్ గార్డెన్ ప్రారంభం.

రుద్రంగి (ప్రభాత వార్త:



రుద్రంగి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో వినియోగించే కూరగాయలు పాఠశాలలోనే పండించి విద్యార్థులకు అందించడం కోసం కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసారు. ఈ కిచెన్ గార్డెన్ ను గురువారం ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నటరాజ్, మండల విద్యాధికారి రామకృష్ణ, మండల వ్యవసాయ అధికారిణి ప్రియదర్శిని, మండల పంచాయత్ అధికారి రాజేశ్వర్ గౌడ్, పంచాయత్ సెక్రటరీ రాందాస్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు గడప వేణు, సతీష్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



చందుర్తి జూలై 24 (ప్రభాత వార్త

ఉపాధ్యాయ, విద్య రంగంలో ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు అన్నారు, ఈ మేరకు చందుర్తి తాహా సిల్దార్ శ్రీనివాస్ కు గురువారం వినతి పత్రాన్ని అందజేస్తారు,జీ ఓ నెంబర్ 25 ను సవరించాలని,ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని,40 దాటిన స్కూల్ తరగతి కి ఒక టీచర్ ఉండాలని,ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే నిర్వహించాలన్నారు,సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లనుసత్వరమే విడుదలచేయాలని, పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని అమలు చేయాలని, జీవో నెంబర్ 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు స్థానికత ఇవ్వాలన్నారు అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తదితర 30 రకాల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి కి పంపారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు నాయకులు వంగ తిరుపతి, తాటికొండ సంజీవ్ కుమార్, కట్కూరి ముఖేష్, గుర్రం కృష్ణారెడ్డి,ఎడ్ల కృష్ణ చైతన్య గుడిమల్ల సురేష్,శ్రీధర్,రఘుపతి రావు, శ్రీనివాస్, ప్రేమ్ సాగర్ ,రమేష్, లక్ష్మీ నారాయణ,మధు,తిరుపతి,సుజాత,శ్రీలత, రజిత,శ్యామల, మీనాక్షి ,స్వరాజ్యలక్ష్మి ,భాగ్యలక్ష్మి ,భార్గవి,నాగమణి,సంయుక్త,జ్యోతి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## ఎమ్మెల్యే ఆది ఆదేశాలతో కదలిన ఆర్టీసీ యంత్రాంగం

### ఎన్గల్ లో రహదారిని పరిశీలించిన అధికారులు

### నేటి నుండి బస్సు ప్రారంభం



చందుర్తి జూలై 24 (ప్రభాతవార్త

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో వర్షానికి కల్వర్టు వద్ద రహదారి కొట్టుకపోగా వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషన్ లో ఖ్రప్రమాదపు అంచున రహదారి.... పట్టించుకోని అధికారులుఖ అనే వార్త కథనం ఈనెల 16వ తేదీన ప్రచురణ కాగా స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు రహదారికి మరమ్మత్తులు చేపట్టగా ఇట్టి రహదారిని గురువారం వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్ పరిశీలించారు, గ్రామానికి బస్సు సౌకర్యం నిలిచిపోవడంతో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇట్టి విషయాన్ని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ఆర్టీసీ అధికారులు గ్రామాన్ని సందర్శించి శుక్రవారం నుండి గ్రామానికి బస్సు ను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రహదారికి మరమ్మత్తులతోపాటు గ్రామానికి బస్సు సౌకర్యం రావడంతో గ్రామ నాయకులు ప్రజలు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్టిసి సిబ్బంది శ్రీనివాస్ మాజీ సర్పంచ్ లు ఎనగంటి శంకర్,లింగం పల్లి సత్తయ్య, ఉప సర్పంచ్ గసిగంటి ప్రభాకర్ నాయకులు లాండే తిరుపతి , లాండే సత్తయ్య,ప్రణయ్, ఆశయ్య,గొర్రె ఎల్లయ్య, గడ్డం దేవయ్య,శంకర్, పంచాయతీ కార్యదర్శి రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

### కెసిఆర్ కిట్లుల పంపిణీ



.రుద్రంగి (ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ టెంపుల్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు ఇటీవల ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రసవించిన మహిళలకు కేసీఆర్ కిట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ . కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతిని ప్రాముఖ్యతనిస్తామంటూ ప్రకటనలు చేస్తున్నప్పటికీ, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కేసీఆర్ కిట్ పథకం ప్రస్తుతం అమలులో లేదని స్థానికులు తెలిపారు. గతంలో కుమార్తె జన్మించినట్లయితే ..13,000, కుమారుడు పుట్టినట్లయితే ..12,000 నగదు సహాయం కూడా ఇచ్చేది. ప్రస్తుతం ఆ పథకం నిలిపివేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో మాతృశిశు సంక్షేమం దెబ్బతింటోందని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దిగావాత్ తిరుపతి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్, మాడిశెట్టి ఆనందం, కంటే రెడ్డి, మంచే రాజేశం, చెప్పాల గణేష్, ఉప్పులుటి గణేష్, గెంటె ప్రశాంత్, అల్లూరి గంగారెడ్డి, కొడగంటి శ్యామ్, గంగారెడ్డి, రవి,బిఆర్ఎస్ కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఆర్ జి త్రీ ఏరియాలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

..రామగిరి ప్రభాతవార్త

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆదేశాల మేరకు ఆర్ జి త్రీ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ఒసీపీటూ, ఏ ఎల్ పి గనులలోబీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను గురువారం టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి అనంతరం నాయకులు మాట్లాడుతూ.. నేటి యువతరానికి స్పూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐటీ, పరిశ్రమలు, పురపాలక శాఖల మంత్రిగా వ్యవహరించి తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్టంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వైపల్యాలను ఎండగడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మరియు దాని అనుబంధ సంస్త అయిన టీబీజీకేఎస్ కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన రాజీలేని పోరాటాన్ని సాగిస్తున్నారన్నారు. ప్రజా నాయకుడైనా కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజులు



మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో దేవ శ్రీనివాస్ ,చిప్ప సురేష్ ,గండి శ్రీనివాస్ ,కుమ్మరి కుంట వెంకటేష్, దాసరి మల్లేష్, లక్ష్మీ నరేష్, కే తిరుపతి, రమేష్ ,ఏ ఎల్ పి గనిలో వివి గౌడ్ ,క్రాంతి యాదవ్ ,ఉషాల శేఖర్, కే సురేష్ ,గట్టు శ్రీను ,చిరంజీవి, కె వెంకటేష్ ,రాజేష్ ,రేళ్ళ సందీప్ కార్మికులు అధిక సంఖ్యలో

# ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండల కేంద్రంలో గురువారం పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా జూలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి,బాణసంచా పేల్చి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ కేటీఆర్ భారతదేశమే గర్వించదగ్గ విధంగా ఐటీ రంగాన్ని అభివృద్ధి దశలో పరుగులు పెట్టించిన నాయకుడు, యువతకు ఆదర్శప్రాయంగా అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి నేటి యువతకు దిక్సూచిగా నిలిచి, అంచెలంచలుగా ఎదిగిన కేటీఆర్ వెంటే మేమందరం ఉండి, కలిసికట్టుగా పని చేస్తామని, ప్రపంచంలోనే ఐటీ రంగాన్ని తెలంగాణను రోల్ మోడల్ గా



నిలిపారని,హైదరాబాద్ నగరాన్ని మరో డల్లాస్ గా మార్చిన ఘనత మన కెటిఆర్ దని,అంతే కాకుండా బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి, తెలంగాణ పునఃనిర్మాణానికి, బంగారు తెలంగాణ ను సాధించడానికి,ఎంతగానో తోడ్పడిన మన కేటీఆర్ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో,ఉండి,జూలప ల్లి రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో,పెద్దాపూర్ మల్లికార్జున స్వామి,యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి, ఆశీస్సులతో మరిన్ని ఉన్నత శిఖరాలను అదిరోహించి గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల మాజీ వైస్ ఎంపిపి మొగురం



రమేష్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాటకుల అనిల్,సింగిల్ విండో మాజీ చైర్మన్ లోక రవీందర్ రెడ్డి,జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు పొట్టాల మల్లేశం,మండల కో ఆప్షన్ మెంబర్ లాల్ మహమ్మద్,పొలగాని సతీష్,చొప్పరి శేఖర్,కొత్త శ్రీధర్, కత్తెర్ల రాజమల్లు,నాయకులు మెండ మల్లేశం,బండి రాజిరెడ్డి,అమరగాని శ్రీనివాస్,మల్లెత్తుల కనుకయ్య,మద్దెల నరేష్,గంగిపల్లి శ్రీనివాస్,మేర శ్రీనివాస్,ఎండి అంకుస్,తొగరు శ్రీనివాస్,మడ్డి శ్రీనివాస్,అబ్బుమియా తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల లో కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలు

ఓదెల ప్రభాతవార్త.

ఓదెల మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ 49వ జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ మండల శాఖ,కేటీఆర్ సేన ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించినారు ఈ సందర్బంగా పార్టీ నాయకులు కేకు కట్ చేసి, పటాకులు కాల్చి సంబురాలు జరిపారు అనంతరం ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్ ఓదెల మండలం పార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మండల పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ కే సతీష్ మాజీ సర్పంచులు గుండేటి మధు యాదవ్ ఓజ్జా కోమలత శ్రీనివాస్, పత్తి మాలతి సమ్మిరెడ్డి, పోతుగంటి రమా రాజు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్ కేటీఆర్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి



సురేష్ గౌడ్ కేటీఆర్ సేన మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ కేటీఆర్ సేన మండల కన్వీనర్ గడ్డం శ్యామ్ నాయకులు పలకల నరసింహారెడ్డి బోడకుంట మహేందర్ చిన్నిత మొగిలి రాచర్ల కుమార్ మార్కర్ రమేష్ తదితరులు పాల్గొన్నార్చు

# గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన
# ఇద్దరికి 5 సంవత్సరాల కఠిన కారాగారం

## ఒక్కొక్కరికి రూ.10వేల జరిమానా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.

గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరికి 5 సంవత్సరాల కఠిన కారాగార కజెలు శిక్ష పడిరది. 2017లో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరికి 5 సంవత్సరాల కజెలు శిక్షతోపాటఱ ఒక్కొక్కరికి 10వేల రూపాయల చొప్పున జరిమానా విధించారు. గోదావరిఖని బస్టాండ్ వద్ద వన్‌టౌన్ పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా, అనుమానాస్పదంగా తిరుగుతున్న ప్రసన్ జిత్ రాయ్, కమలేష్ గోల్డర్ అనే ఇద్దరిని ఆపి వారి వద్ద ఉన్న బ్యాగ్‌లను తనిఖీ చేశారు. ఒక్కొ బ్యాగ్‌లో 5 కిలోల చొప్పున 10 కిలోల గంజాయి లభ్యమైంది. వీరు ఒరిస్సాలోని గుర్తు తెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లుగా పోలీసులకు తెలిపారు. దీంతో అప్పటి ఇన్‌స్పెక్టర్ జి.కృష్ణ కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించారు. తదుపరి కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో పెద్దపల్లి జిల్లా కోర్టులో విచారణ జరిగింది. జడ్జి కె.సునీత ఇరువురి వాధనలు వినగా, నేరం రుజువు కావడంతో 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 10వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. నేరస్తులకు శిక్ష పడటంలో ముఖ్య పాత్ర పోషించిన పబ్లిక్



ప్రాసిక్యూటర్ బాదం రమేష్, పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్ పర్యవేక్షణలో సాక్షులను ప్రవేశ పెట్టడానికి సహకరించిన ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ అరుగొండ సతీష్ కుమార్, పి.కోటేవ్వర్ రావులను రామగుండం సిపి అంబర్ కిషోర్ ఈ సందర్భంగా అభినందించారు.

# మంథని వార్త

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



రామగిరి ప్రభాత వార్త

బ్రిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు సెంటినరీ కాలనీలోని సాయిరాం గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు అందరూ కలిసి కేక్ కట్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేటీఆర్ కు బర్త్డే విషెస్ తెలిపారు. వారందరూ అభిమానించే నాయకుడు కేటీఆర్ కు వారి ప్రేమ, ఆశీస్సులు పొంది మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తూ రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మంథనిలో కేటీర్ జన్మదిన వేడుకలు



మంథని రూరల్ ప్రభాతవార్త

మంథని మాజీ ఏమ్మెల్యే ఈపుట్ట మధుకర్ ఆదేశాలు మేరకు మంథని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు సందర్బంగా కేక్ కట్ చేసి పటకాయలు పేల్చిస్విట్స్ పంపిణీ చేసి, నాయకులు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,ఏగోళం శంకర్ గౌడ్. మాజీ జడ్పీటీసీ తాగారం సుమలత శంకర్ లాల్. సింగల్ విండో డైరెక్టర్ మచిడి రాజు గౌడ్. మాజీ సర్పంచ్ లు కనవేన శ్రీనివాస్.కనవేన కొమురయ్య. పోగుల సాధనందం.కేక్కర్ల సునీత.కారేంగుల సుధాకర్.పుట్ట రామయ్య. రొడ్డ శ్రీనివాస్.అలుగువెల్లి విరరెడ్డి.ఎరులకల తిరుపతమ్మ. తిరుపతి. దండే ప్రసాద్. ఎరవెల్లి నరేష్ రావు. మిరియాల ప్రసాద్ రావు. పెగడ శ్రీనివాస్. వేముల లక్ష్మణ్. ఆరెపల్లి కుమార్.కాయితి సమ్మయ్య.గర్రెపల్లి సత్తన్న. పుప్పాల తిరుపతి. జంజర్ల శేఖర్.మంతెన లక్ష్మన్. బెల్లం కొండా ప్రకాష్ రెడ్డి.యాకుబ్.ఇర్పన్. అసిఫ్ తో పాటు నాయకులు.కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనింగ్ లీజు భూముల ఎక్స్ గ్రేషియా చెక్కుల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో సుందిళ్ళ గ్రామ రైతులకు సింగరేణి మైనింగ్ లీజు భూములకు సంబంధించిన ఎక్స్‌గ్రేషియా పైకంను చెక్కుల ద్వారా ర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కమిటీ అధికారుల సమక్షంలో సుందిళ్ల గ్రామ రైతులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి జిడికె సిఎం పరిధిలోని సింగరేణి మైనింగ్ లీజు భూముల్లో సుందిళ్ళ గ్రామ రైతులు సింగరేణి భూమిని తాత్కాలికంగా కొంత కాలం జీవనోపాధి కొరకు ఉపయోగించుకున్నారని, ఇప్పుడు ఆ భూమిలో సింగరేణి ఉపరితల గని పనులు చేపడుతున్న సందర్భంగా సింగరేణి యాజమాన్యం ఎక్స్‌గ్రేషియా కింద ఎకరానికి రూ.6.50లక్షల చొప్పున 16.04 ఎకరాలకు గాను 7 చెక్కులను అందించినట్లు తెలిపారు. ఎక్స్ గ్రేషియా పైకము చెల్లింపు నిలిపివేయలేదని, సింగరేణికి అందిన అప్లికేషన్‌లను పరిశీలించి అర్హులకు ఎక్స్ గ్రేషియా చెల్లించు ప్రక్రియ కొనసాగబడుతుందని జిఎం తెలిపారు. దీన్ని ప్రజలు గమనించాలని అన్నారు.

## మల్లపూర్ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

ధర్మారం ప్రభాతవార్త ..

ధర్మారం మండలంలోని మల్లపూర్ గురుకుల పాఠశాలను ఈ రోజు సందర్శించడం జరిగిందని,విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న వసతులు,మధ్యాహ్న భోజనం,టాయిలెట్లు వంటి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,బోజన నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని,పాఠశాలలో కొంత నీటి సమస్య ఉండటంతో ఒక బోర్ వేల్ కావాలని నా దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురావడం జరిగిందని వెంటనే దాన్ని మంజూరు చేస్తున్నామని,వర్ష కాలం కాబట్టి విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున 15 రోజులకు ఒకసారి జిల్లా



వైద్య బృందంతో కలసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించడం జరిగిందని,డైనింగ్ హాల్ కూడా కొంత చిన్నగా ఉంది అని చెప్పడం జరుగుతుందని,అట్టి సమస్యను కూడా వీలైంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం పెగడపల్లి అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు ఉప్పు గండ్ల నరేందర్ రెడ్డి, గాజుల గంగాధర్, మాదారపు కరుణాకర్ రావు, తీర్మాని నరసింహారెడ్డి, ఉప్పులంచ లక్ష్మణ్, మడిగల తిరుపతి, ఇరుగురాల అజయ్, సాగి శ్రీనివాసరావు, గుర్రం తిరుపతిరెడ్డి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, చిందం తిరుపతి, రాచకొండ ఆనంద్, సంజీవరెడ్డి, పెద్ది రమేష్, కొండయ్య, కాసెట్టి వీరేశం, షేక్ షకీల్, రాజశేఖర్ గౌడ్, భోగ



లక్ష్మీ మ్నారాయణ, నలువాల లక్ష్మణ్, అరుణ్, పొన్నగంటి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక ను పరిశీలించిన సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని గోవిందుపల్లి రోడ్ లో గల స్మశాన వాటికను స్థానిక నాయకులతో కలిసి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరిశీలించారు. స్మశాన వాటిక వరకు వర్షానికి రోడ్డు బురదమయం అవ్వడంతో రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్లి స్మశాన వాటికను అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అంత్యక్రియలు నిర్వహించే సమయంలో వెళ్లడానికి సరైన దారి లేకపోవడంతో పొలాల్లో నుంచి మోసుకెళ్లే దుస్థితి ఉన్నదని ఈ సమస్య పట్ల గత పదేళ్లుగా పాలకులకు వివరించిన తమ సమస్య పట్ల నిరక్ష ్యంl వహించారని స్థానికులు ఆరోపించారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మౌలిక వసతులు, రహదారి లేకపోవడం బాధాకరమని దారికి మరియు స్మశానం నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేపించి త్వరలోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని స్థానికులకు మంత్రి హామీ ఇచ్చారు.స్మశాన వాటికకు ఉన్న స్థలం సరిపోకపోతే అవసరమైన కొంత స్థలాన్ని ఇస్తామని చెన్నాడి సుమంజలి వారి కుమారుడు ఉమేష్ రావు ఈ సందర్భంగా మంత్రికి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్, పి ఆర్ డి ఇ అశ్విన్, తాహాసిల్దారు వరందన్, ఎంపీడీవో రామిరెడ్డి, ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,నాయకులు రాపల్లి గంగన్న,గురిజేల బుచ్చిరెడ్డి, చిర్ర దిలీప్, కాసారపు ప్రవీణ్, తడగొండ విజయ్,చెవులమద్ది గంగాధర్,చెవులమద్ది హనుమండ్లు,కట్ట లక్ష్మణరావు,జెరిపోతుల నరేష్,కొమురయ్య,నక్క అశోక్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐజేయు ఈసి మెంబర్ కు ఘన సన్మానం

గొల్లపల్లి, ప్రభాతవార్త



: ఇటీవల జగిత్యాలలో నిర్వహించిన టియూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఎన్నికల్లో ఇసీ మెంబర్గా ఎన్నికైన టీ న్యూస్ విలేకరి మనోజ్ గౌడ్ ను గొల్లపల్లి మండల ఫోటో వీడియో అండ్ మిక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా అధ్యక్షుడు పొనగంటి రత్నం మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తూ నిత్యం సమాజానికి నూతన విషయాలను వెలుగులోకి తెస్తూ విలేకరులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సజ్జనపు జనార్ధన్, క్యాషియర్ గంగాధర్, సహాయ కార్యదర్శి పవన్,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త



: బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు గొల్లపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు.తెలంగాణ భవిష్యత్ నాయకుడు కేటీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోస్కుల జెలెందర్,మాజీ అధ్యక్షులు బొల్లం రమేష్,మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,ఫ్యాక్స్ చైర్మన్ గందే మాధవరావు, మాజి సర్పంచ్ లు నేరెళ్ల గంగరెడ్డి,అలిశెట్టి రవీందర్, ఎరవేని రమేష్ ,కొక్కు అంజనేయులు,పాదం రమేష్,మాజి ఉపసర్పంచ్ మారం రాజశేఖర్, మాజి ఎంపిటిసి కొక్కుల భూమయ్య,ఏ ఎం సి మాజి చైర్మన్ హనుమండ్లు, వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, యువత అధ్యక్షులు చెవుల రవీందర్, నాయకులు బోయపోతు గంగాధర్, అవారి చందు,కచ్చు కొమురయ్య,దావుల రాకేష్, కోమల్ల జలందర్,కలకోట సత్యం, భోజనపు శ్రీనివాస్, కూన రాజేందర్,బోయపోతు వనిత తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## ప్రాథమిక వ్యవసాయ సహకార పరంపర సంఘాన్ని ఆకస్మిక తనిఖీ

ప్రభాతవార్త 24 వెల్గటూర్



మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం ఆకస్మికతనికి చేపట్టారు.అనంతరం సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు అవసరం ఉన్నంతవరకే యూరియా ఇవ్వాలని అక్కడ ఉన్న సిబ్బందికి తెలియజేశారు.మండలంలోని ఫర్టిలైజర్ షాపులలో యూరియా నిలువలను ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకోగలరని ఏవో ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సిబ్బంది సేల్స్ మెన్ వాడకాపురం సంతోష్ సెక్రెటరీ పూర్ణచంద్ కంప్యూటర్ ఆపరేటర్ అనిల్ పి ఎస్ ఎస్ చైర్మన్ గోలి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం అందజేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన దివ్యాంగునికి ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం సంక్షేమ శాఖ మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ అందజేశారు. గ్రామానికి చెందిన వికలాంగుడు అత్తెన రాజమల్లుకు నివాసం ఉండడానికి గృహం లేకపోవడంతో కొద్దిరోజుల క్రితం మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విన్నవించారు స్పందించిన మంత్రి వివరాలు తీసుకొని ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. మాట ఇచ్చిన ప్రకారం గురువారం రోజున రాజమల్లుకు గ్రామానికి వచ్చి ఇంటి మంజూరు పత్రాన్ని మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నీడ కోసమే ఇందిరమ్మ ఇండ్ల పథకం ఉద్దేశమన్నారు.

## కేటీఆర్ పై అభిమానం చాటుకున్న నాయకులు

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని రాంభద్రునిపల్లి గ్రామంలో గురువారం బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా పొలములో వరి నారుతో కేటీఆర్ పేరు నమూనా నాటు వేసి అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు లోకమల్లారెడ్డి, నాయకులు కోరు కంటి రాజేశ్వరరావు, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, వెల్మ సత్యనారాయణ రెడ్డి, మడిగల తిరుపతి, రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నాయకులను వేధించిన వారినీ వదిలిపెట్టం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే గెలుపు

## ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను వేధిస్తే తీవ్ర పరిణామాలుంటాయని, వేధించిన వారిని వదిలిపెట్టమని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ హెచ్చరించారు. పిసిసి ఉపాధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి హుజురాబాద్ నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు గురువారం జమ్మికుంట మున్సిపాలిటి పరిధిలోని కొత్తపల్లిలో, కమలాపూర్ లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి స్వయంగా నియోజకవర్గానికి ఏమీచేయలేకపోయినా కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అందించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కమలాపూర్ లో ప్రజలకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందిస్తే స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెక్కుల కాలం పూర్తి అయిపోయిన తర్వాత ఇచ్చాడంటే ఎంత నిర్లక్ష్యమో అర్థం చేసుకోవచ్చునని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోయిందని, కారుకు ఉన్న నాలుగు చక్రాలను నలుగురు పీక్కుపోయారని, కారు డ్రైవర్ ఫామ్ హౌస్ లో పన్నాడని, ఇకనైనా కౌశిక్ రెడ్డి ఇతర పార్టీల గురించి మాట్లాడడం మానేసి తన పార్టీలో ఉన్న పరేషాన్ పట్టించుకోవాలని సూచించారు. ఇకనైనా బిఆర్ఎస్ పార్టీ బిసిలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్లపై స్పందించకుంటే కౌశిక్ రెడ్డిని నియోజకవర్గంలోని బిసిలు రాళ్లతో కొట్టి తరిమేసే పరిస్థితి వస్తుందని తీవ్రంగా దుయ్యబట్టారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుంచుకొని నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ నాయకులతో కలిసి గెలిపించుకునే బాధ్యత మాదే అని అన్నారు. అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా, నియోజకవర్గ బాధ్యులు, జిల్లా నేతలను కలుపుకుని గెలిపించడానికి కృషి చేస్తానని చెప్పారు. అలాగే చుట్టూ 100 గ్రామాల నుండి వైద్యం కోసం వచ్చే జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని, ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి ఆసుపత్రిలో కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయిస్తానని అన్నారు. వ్యాపార కేంద్రమైన జమ్మికుంట నుండి హైదరాబాద్ కు లోగడ నిత్యం బస్సులు నడిచేవని వాటిని కూడా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి బస్సుల పునరుద్ధరణకు చొరవ చూపిస్తానని, బస్సులు ప్రారంభమైన మొదటి రోజు తానే స్వయంగా హైదరాబాద్ నుండి జమ్మికుంటకు బస్సులో ప్రయాణిస్తానని జమ్మికుంట ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం నాయకులు, కార్యకర్తల పిలుపు మేరకు కమలాపూర్ లో వివిధ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరుకాల వీరేశలింగం, పొనగంటి మల్లయ్య, ఎగ్గని శ్రీనివాస్, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, వొల్లాల శ్రీనివాస్, పొనగంటి రవి, కృష్ణమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్, హనుమాన్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ బల్మూర్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చెన్నవేన రమేష్ కు ఇటీవల వివాహం జరగగా పిసిసి ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ గురువారం మడిపెల్లి గ్రామంలోని యువజన కాంగ్రెస్ నాయకుడు చెన్నవేన రమేష్ స్వగృహానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరకాల వీరేశలింగం, ఎర్రబెల్లి రాజేశ్వర రావు, ఉప్పుల సాంబశివ రెడ్డి, వోల్లాల శ్రీనివాస్, సదాశివ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలనీలో వైద్య శిబిరం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:




వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో గురువారం డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 54 మంది కాలనీ ప్రజలకి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 4గురు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ఈ శిబిరానికి వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్తపోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత డ్రైడే ప్రత్యేకత గురించి దోమల నివారణ, అవి కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు రత్నకుమారి అరుణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు మంజుల, రజిత, ఆశా కార్యకర్తలు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులుగా గూడెపు మొగిలి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన గూడెపు మొగిలయ్య ని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షులు గొర్రె మహేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. తన పై నమ్మకం తో ఈ పదవిని ఇప్పించిన హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు కి రుణపడి ఉంటానని, ప్రణవ్ బాబు, గొర్రె మహేందర్ చేతుల మీదుగా నియామక ప్రతాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవిందర్ కి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గూడెపు సారంగపాణికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, విష్ణుదాస్ వంశీధర్ రావు, డాక్టర్ మోటం కుమారస్వామి, మాజీ ఎంపిపిలు తడుకు శ్రీకాంత్, మాట్ల రమేష్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పుల్లూరి శ్రీనివాస్ రావు, బొల్లం రాజిరెడ్డి, చెరిపెల్లి రామచంద్రం, వ్యవసాయ మార్కెట్ పాలకవర్గానికి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, యువజన కాంగ్రెస్ నాయకులకు గూడెపు మొగిలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షాలకు తెగిన రోడ్డు

### ప్రవహిస్తున్న చెక్ డ్యామ్, మానేరు వాగు

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఎగువ ప్రాంతల నుండి వచ్చి చేరిన వర్షపు నీరుతో గురువారం మామిడాల పల్లి గ్రామ కొక్కెర కుంట ఉప్పొంగడముతో నిర్మాణములో ఉన్న ప్రధాన మట్టి అప్రోచ్ రోడ్ తెగి పోవడంతో కరీంనగర్, జమ్మికుంటకు వెళ్ళవలసిన బస్సులు వయా ఊటూరు మీదుగా పోతున్నాయి. ఇదిలా ఉండగా మండలములో భారీ వర్షాల ప్రవాహంతో వీణవంక మండలంలోని మానేరు వాగు, చెక్ డ్యామ్ లు ఉప్పొంగుతున్నాయి. నేటి వరకు ఎలాంటి ప్రాణ నష్టాలు జరుగలేదని అధికారులు, ప్రజలు తెలిపారు.

## ఎస్సీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడివో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని ఎస్సీ హాస్టల్ ను గురువారం కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో గుండె బాబు విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు, బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. అదే విధంగా వసతి గృహంలోని గదులను, పరిసర ప్రాంతాల పరిశుభ్రతను కూడా పరిశీలించారు. వసతి గృహం పరిసరాల పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు. మెనూను ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు వేడి వేడిగా, తాజాగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆహార నాణ్యతను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్ కు సూచించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కట్టుబడి ఉన్నామని, ఈ దిశగా అందరూ కృషి చేయాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా ఎంపిడివో గుండె బాబు హాస్టల్ లోని వివిధ అంశాలను పరిశీలించి, మెరుగుపరచడానికి హాస్టల్ వార్డెన్ కు, అవసరమైన సూచనలను సూచించారు.

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

వీణవంక, ప్రభాత వార్త:





వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుకాశి యాదగిరి గత నెల రోజుల క్రితం ప్రమాదంలో గాయపడ్డాడు. ఇదిలా ఉండగా నర్సింగాపూర్, వల్బాపూర్ గ్రామాల్లో పలువురి కుటుంబాలతో యాదగిరిని గురువారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మాజీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రషీద్, దేవాదాయ ధర్మకర్త మధుకర్ రెడ్డి, కండె మహేందర్, సదయ్య తో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మానసిక దివ్యాంగ పాఠశాలలో రాజేశ్వరరావు వర్ధంతి వేడుకలు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త: జమ్మికుంట పట్టణంలోని సాయి మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో గురువారం దివంగత వొడితల రాజేశ్వరరావు 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ వొడితల రాజేశ్వరరావు ఎన్నోసార్లు ఆశ్రమాన్ని సందర్శించారని, వారు ఆశ్రమానికి తగిన సహాయ, సహకారాలు అందించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న దివ్యాంగ విద్యార్థులందరికి పరంకుశం కృష్ణస్వామి ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. చెల్పూరు బుచ్చిబాబు పండ్లు, స్వీట్స్, బిస్కెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పరంకుశం కృష్ణ స్వామి, చంద్రగిరి శ్రీనివాస్, సలీం పాషా, కొమురన్న, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

